


సూర్య రేఖ
తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం
సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 123 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శనివారం 2 నవంబర్ 2024 | వెల : 4/-


# గులాబీ నేతలకు రివర్స్ పంచ్

- సాక్షాత్తు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో.. మూసీ పరివాహక ప్రాంత ప్రజలకు ఎటువంటి అన్యాయం జరగకుండా, మూసీ నది ప్రక్షాళన పేరుతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నారు.
- ఇప్పటికే సర్వే బృందాలు సర్వే చేయగా, నిరంతరం అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్షలు నిర్వహిస్తూ, మూసీ పునరుజ్జీవానికి కట్టుబడి ముందడుగు వేస్తున్నారు.
- ఒక్కరోజు మాతోపాటు ఉండండి. ఈ మాటలు అంటున్నది ఎవరో కాదు మూసీ పరివాహక ప్రజలు.
- మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్, బిజెపి నేత ఈటెలలనే.



హైదరాబాద్

అయ్యా నేతలారా.. మీ రాక కోసం మేము వెయిటింగ్. మీకోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. మీరందరూ రండి.. ఒక్కరోజు మాతోపాటు కలిసి ఉండండి. మీకోసం ప్రత్యేక ఏర్పాట్లు కూడా చేశాం. మీరందరూ తికమక చెందకుండా.. మీకు బస ఏర్పాటు చేసిన గదుల వద్ద మీ చిత్రాలను ఉంచాం. ఇక రండి.. ఒక్కరోజు మాతోపాటు ఉండండి. ఈ మాటలు అంటున్నది ఎవరో కాదు మూసీ పరివాహక ప్రజలు. ఎవరిని ఉద్దేశించో తెలుసా.. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్, బిజెపి నేత ఈటెలలనే. మూసీ పునరుజ్జీవం కోసం తెలంగాణ కాంగ్రెస్ సర్కార్ ప్రత్యేక దృష్టి సారించి, అభివృద్ధి ప్రణాళిక సిద్ధం చేసుకున్న విషయం తెలిసిందే. సాక్షాత్తు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో.. మూసీ పరివాహక ప్రాంత ప్రజలకు ఎటువంటి అన్యాయం జరగకుండా, మూసీ నది ప్రక్షాళన పేరుతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నారు. ఈ మేరకు ఇప్పటికే సర్వే బృందాలు సర్వే చేయగా, నిరంతరం అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్షలు - మిగతా 3లో



## బీఆర్ఎస్ హయాంలో విద్య వ్యవస్థ నాశనమైంది

- పంచాయతీరాజ్ గిరిజన అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క విసుర్లు
- విద్యా శాఖకు కేసీఆర్ ప్రభుత్వం చేసింది శూన్యం
- విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉండాలనే లక్ష్యంతో రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారు
- ఏడేళ్లుగా ధరలు విపరీతంగా పెరిగాయి
- అందుకు అనుగుణంగా డైట్, కాస్మోటిక్ ఛార్జీలు ఎందుకు పెంచలేదు

హైదరాబాద్

బీఆర్ఎస్ హయాంలో విద్య వ్యవస్థ నాశనమైందని పంచాయతీరాజ్ గిరిజన అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క విమర్శలు చేశారు. విద్యా శాఖకు కేసీఆర్ ప్రభుత్వం చేసింది శూన్యమని విమర్శించారు. విద్యార్థుల బాధలు తెలిసిన రేవంత్ రెడ్డి సీఎంగా ఉన్నారని తెలిపారు. విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉండాలనే లక్ష్యంతో రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని ఉద్ఘాటించారు. అందుకే ఎన్నడు లేని విధంగా హాస్టల్, గురుకుల విద్యార్థులకు - మిగతా 3లో



## 'వర్డ్ ఆఫ్ ది ఇయర్ 2024'గా కొత్త పదం 'బ్రాట్'

- విశ్వాసం, స్వతంత్రత, సుఖాలు కోరుకునే వైఖరి అనే అర్థాలిస్తున్న పదం
- 2024లో ఎక్కువ మాట్లాడుతున్న పదాల్లో ఒకటని పేర్కొన్న కాలిన్స్ డిక్షనరీ
- యూకే సింగర్ చార్లీ ఆల్బమ్‌లో వాడిన పదానికి డిక్షనరీలో చోటు

# తెలంగాణలో మయోనైజ్ బ్యాన్

- ప్రజల ఆరోగ్యానికి ముప్పు తెస్తున్న మయోనైజ్‌ను రాష్ట్రంలో నిషేధిస్తూ తెలంగాణ వైద్యారోగ్య శాఖ కీలక ఉత్తర్వులు
- ఈ మేరకు ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఇందుకు సంబంధించి ఉత్తర్వులు జారీ
- రాష్ట్రంలో పలు హోటళ్లు, ఫుడ్‌స్టాళ్లలో తరచూ ఎంక్వైరీలను చేయాలని సంబంధిత అధికారులకు కీలక సూచనలు
- రాష్ట్రంలో నూతనంగా 3 ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్‌లు, 5 మొబైల్ ఫుడ్ సేఫ్టీ ల్యాబ్స్ ఏర్పాటు చేయాలి




హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ప్రజల ఆరోగ్యానికి ముప్పు తెస్తున్న మయోనైజ్‌ను రాష్ట్రంలో నిషేధిస్తూ తెలంగాణ వైద్యారోగ్య శాఖ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఇందుకు సంబంధించి ఉత్తర్వులు జారీ చేయనున్నారు. రాష్ట్రంలో పలు హోటళ్లు, ఫుడ్‌స్టాళ్లలో తరచూ ఎంక్వైరీలను చేయాలని సంబంధిత అధికారులకు ఈ సందర్భంగా మంత్రి కీలక సూచనలు చేశారు. రాష్ట్రంలో నూతనంగా 3 ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్‌లు, 5 మొబైల్ ఫుడ్ సేఫ్టీ ల్యాబ్స్ ఏర్పాటు చేయాలని దామోదర రాజనర్సింహా ఆదేశించారు. కల్తీ ఆహారపదార్థాల్ని తీసుకొని పలువురు తీవ్ర అనారోగ్యం పాలవుతోన్న ఘటనల నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని - మిగతా 3లో



## తెలంగాణకు కొత్త సీఎం కన్ఫామ్

- బీజేఎల్పీ నేత సంచలన కామెంట్స్
- కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డికి అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదు 2025 జూన్ నుంచి డిసెంబర్‌లోగా తెలంగాణకు కొత్త ముఖ్యమంత్రి రాబోతున్నారని జోస్యం
- కేరళలో ప్రియాంక గాంధీ నామినేషన్ వేసేటప్పుడు వెళ్లినా.. రేవంత్‌ను రాహుల్ గాంధీ కలవలేదు.




## అక్టోబరులో రికార్డ్ స్థాయిలో జీఎస్టీ వసూళ్లు

- రూ.1.87 లక్షల కోట్లుగా నమోదు
- గత ఏడాదితో పోలిస్తే పోలిస్తే 8.9 శాతం, గత నెలతో పోలిస్తే 8.1 శాతం వృద్ధి నమోదు
- రూ.33,821 కోట్లు సీజీఎస్టీ, రూ.41,864 కోట్లు ఎస్‌జీఎస్టీ, రూ.99,111 కోట్లు ఐజీఎస్టీ రూపంలో వసూలు
- 2024లో ఇప్పటి వరకు నమోదైన వసూళ్లు రూ.12.74 లక్షల కోట్లు

## దీన్ని రాజకీయం చేయొద్దు...

- ఎలాంటి అపోహలు సృష్టించవద్దు: బీసీ కమిషన్ చైర్మన్
- ఏ తప్పుడు సమాచారం ఇచ్చినా చర్యలు తప్పవని హెచ్చరిక
- అన్ని కులాల సామాజిక ఆర్థిక పరిస్థితులు తెలుస్తాయని వ్యాఖ్య
- కులగణనలో అన్ని కుల సంఘాలు కీలక పాత్ర పోషించాలన్న చైర్మన్



# గులాబీ నేతలకు రివర్స్ పంచ్

-మొదటిపేజీ తరువాయి

నిర్వహిస్తూ, మూసీ పునరుజ్జీవానికి కట్టుబడి ముందడుగు వేస్తున్నారు. మూసీ పరివాహక ప్రాంత ప్రజలకు ప్రభుత్వం తరఫున తప్పనిసరిగా డబుల్ బెడ్ రూములు అందజేస్తామని ఇటీవల సీఎం ప్రకటించారు. అంతేకాదు చాలావరకు మూసీ పరివాహక ప్రజలు స్వచ్ఛందంగా తమ ఇళ్ల ను ఖాళీ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, ప్రభుత్వం కేటాయిస్తున్న డబుల్ బెడ్ రూమ్ గృహాలలోకి వెళ్లేందుకు సిద్ధమని ప్రకటించారు. అయితే మూసీ పునరుజ్జీవం పై బీఆర్ఎస్ విమర్శలు చేస్తున్న విషయం తెలిసిందే. మూసీ నది పేరుతో అవినీతికి పాల్పడేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని ఇటీవల మాజీ మంత్రి కేటీఆర్ సైతం విమర్శించారు. మూసీ పునరుజ్జీవంలో వెనకడుగేసే ప్రసక్తే లేదని, పరివాహక ప్రాంత ప్రజలకు అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. మూసీ పరివాహక ప్రాంతాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి, రాత్రి 7 గంటల నుండి ఉదయం 7 గంటల వరకు భారీ మార్కెట్



నిర్వహించేలా కూడా ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేస్తుందని సీఎం అన్నారు. అంతేకాదు తాను మూసీ ప్రాంతాలలో పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు, కేటీఆర్, హరీష్ పాల్గొనాలని, అప్పుడే స్థానిక ప్రజలను మూసీ అభివృద్ధిపై అడుగుదామంటూ సవాల్ విసిరారు. ఇలా మూసీ పునరుజ్జీవం కేంద్రంగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ మధ్య విమర్శల పర్వం సాగుతుండగా, మూసీ పరివాహ ప్రజల పేరుతో ఒక ప్రకటన విడుదలైంది. అయ్యా కేసీఆర్, కేటీఆర్, ఈటెల రాజేందర్ గార్లూ.. ఒక్కరోజు మాతో కలిసి మూసీ ఒడ్డున ఉండి చూడండి.. మా బాధలు మీకు తెలుస్తాయి.. మీ కోసం ప్రత్యేక బస కూడా ఏర్పాటు చేశాం.. అంటూ మూసారాం బాగ్ మూసీ పరివాహక ప్రాంతంలో ప్రత్యేక ఏర్పాట్లు కూడా చేశారు. ఇక్కడి కంపు మీకు తెలుస్తుంది. మీరు వచ్చేందుకు సిద్ధమే కదా అంటూ అక్కడి ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అక్కడి ప్రజలు, కాంగ్రెస్ నాయకులు. వీరి కోసం చేసిన బస ఏర్పాట్ల వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఆ వీడియోలో ఓ మంచం, ఒక బబుల్, అక్కడే బాత్ రూమ్స్, ఇలా ఏర్పాట్లు చేసినట్లుగా ఉంది. మాకు ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ లు కేటాయిస్తే స్వచ్ఛందంగా ఇక్కడ ఇళ్లను ఖాళీ చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, అలాంటప్పుడు దీనిపై రాజకీయం ఎందుకంటూ వారు ప్రశ్నించడం గమనార్హం. మరి మూసీ పరివాహక ప్రజల పిలుపుకు కేసిఆర్, కేటీఆర్, ఈటెల రాజేందర్ ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.

# కవితకు జాగృతి చిక్కు

**హైదరాబాద్ :** భారత్ జాగృతి బతుకమ్మ పండుగ నేపథ్యంలో ఏర్పడి.. తర్వాత కాలంలో ఉద్యమం దిశగా సాగిన వ్యవస్థ. కేసీఆర్ కుమార్తె కవిత ఆధ్వర్యంలో ఆరంభంలో బాగానే నడిచినా.. క్రమేపీ జాగృతి కార్యకలాపాల వేగం తగ్గిందనే చెప్పాలి. ఢిల్లీ లిక్కర్ కేసులో.. కవిత పేరు చేర్చిన నాటి నుంచి తెలంగాణలో ఈ మాటే దాదాపు కనుమరుగు అయ్యిందనే ప్రచారం సాగుతోంది. ప్రస్తుతం జాగృతి భవితవ్యం ప్రశ్నార్థకంగా మారిందట. భారతీయ రాష్ట్ర సమితి అనుబంధ సంస్థగా పేరు తెచ్చుకున్న భారత్ జాగృతిని కేసీఆర్ కుమార్తె కవిత ప్రారంభించారు. తెలంగాణ ప్రాంతానికి అత్యంత కీలకమైన బతుకమ్మ పండుగ నిర్వహణ కోసం ప్రారంభమైన జాగృతి.. తర్వాత కాలంలో అనేక సభలూ.. సమావేశాలు నిర్వహించింది. జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలిగా కవిత ఉండి.. అన్నీ తానై నడిపించారు. ఇక్కడవరకూ ఓకే.. కానీ.. ఇటీవల కాలంలో ఆమె జైలుపాలు కావటంతో.. జాగృతి భవితవ్యం ఏంటని చర్చ జోరుగా సాగిందట. భారత్ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కవిత? రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ జాగృతి కమిటీలను మార్చి 10న రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. త్వరలోనే నూతన కమిటీలు ఏర్పాటు చేస్తామని ఆమె ప్రకటించారు కూడా. జాగృతి కమిటీలు రద్దు చేసి.. సుమారు ఏడు నెలలు దాటినా? నూతన కమిటీలపై ఆమె దృష్టి సారించడం లేదనే వార్తలు గుప్పుమంటున్నాయి. ఢిల్లీ లిక్కర్ కేసులో అరెస్టైన కవిత.. చాలాకాలం జైలు జీవితాన్ని గడిపారు. ఒకానొక సమయంలో ఆమెకు బెయిల్ కూడా రాని పరిస్థితి ఏర్పడింది. ఓ వైపు తెలంగాణలో అధికారం కోల్పోవటం, మరోవైపు కుమార్తె జైలు పాలవటంతో కేసీఆర్.. ఉక్కిరిబిక్కిరి అయ్యారు. దేశ రాజకీయాల్లోనూ చక్రం తిప్పుతానని శపథం చేసిన కేసీఆర్ ప్రస్తుతం ఫామ్‌హౌస్‌కే పరిమితం అయ్యారు. ఈ నేపథ్యంలో కొత్త కమిటీల మాటెలా ఉన్నా.. జాగృతి ఉంటుందా లేదా అనే



అనుమానాలు తెరపైకి వస్తున్నాయి. 2006 ఆగస్టులో భారత్ జాగృతిని కవిత ఏర్పాటు చేశారు. తర్వాత ఏడాది అంటే 2007 నవంబర్ నుంచి జాగృతి ఆధ్వర్యంలో కార్యక్రమాలు అధికారికంగా ప్రారంభమ్యాయి. బతుకమ్మ పండుగను అన్ని తామై జాగృతి సభ్యులు ముందుండి నడిపించారనే వాదన ఉంది. 2014లో ఃఖీూ అధికారంలోకి వచ్చిన తరువాత పదేళ్లపాటు తిరుగులేని ఆధిపత్యాన్ని? జాగృతి కొనసాగించింది. జాతీయ, రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ కమిటీలను పెద్ద ఎత్తున్న ఏర్పాటు చేసి తమ పరిధిని పెంచుకోవటంపై కవిత దృష్టి సారించారు. ఏమైందో? ఏమో?.ఃఖీూ పార్టీ అధికారం కోల్పోయిన తరువాత జాగృతి కమిటీలు రద్దు చేశారు కవిత. ఢిల్లీ లిక్కర్ కేసులో బెయిల్‌పై విడుదల అయిన కవిత.. జాగృతి నూతన కమిటీలపైన దృష్టి సారిస్తారని అందరూ భావించారు. తీరా చూస్తే.. ఆమె పూర్తిస్థాయి విశ్రాంతికే పరిమితం అయ్యారట. నూతన కమిటీల ఊసే లేకపోవటంతో.. జాగృతి భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది. జాగృతి కమిటీల్లో ఉన్నవారు.. ఎటూ తేల్చుకోలేక పోతున్నారట. కమిటీలు రద్దు అయ్యి నెలలు గడుస్తున్నా.. నూతన కమిటీలపై దృష్టి పెట్టకపోవడం, ఎవరికీ ఆమె అందుబాటులోకి రాకపోవడంపై.. గతంలో జాగృతి కమిటీలో ఉన్నవారంతా ఆందోళన వ్యక్తం చేస్తున్నారట. భారత్ జాగృతి.. నూతన కమిటీలను ఎందుకు ఏర్పాటు చేయడం లేదని చర్చ.. తెలంగాణ వ్యాప్తంగా సాగుతోందట. గతంలో యాక్టివ్‌గా ఉండి అన్నీ తానై నడిపించిన కవిత.. కేసులో ఇరుక్కోవటంతో సమయం లేక ఆ కార్యక్రమాలకు దూరంగా ఉన్నారట. ఆమె బయటకు వచ్చాక.. మళ్లీ భారత్ జాగృతిపై దృష్టి సారిస్తారని అంతా భావించారు. కానీ.. కవిత మాత్రం తాను విశ్రాంతి తీసుకుంటానని ప్రకటించటంతో ఓ రకంగా జాగృతి సభ్యులు తీవ్ర నిరాశ వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. నవంబర్ నెలలో జాగృతి కార్యకలాపాలపై దృష్టి సారిస్తారనే వార్తలూ వినిపిస్తున్నాయి. పార్టీ అధికారం కోల్పోయింది కాబట్టి.. నూతన కమిటీల ఏర్పాటులో జాప్యం జరుగుతుందా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఉద్యమ సమయంలో ఏర్పాటు చేశారు కాబట్టి.. అధికారం కోల్పోగానే ఎలా రద్దు చేస్తారని.. అందులోని సభ్యులే చర్చించుకుంటున్నారట. అసలు జాగృతి కమిటీలు రద్దు ఎందుకు చేసుకోవాల్సి వచ్చిందని పొలిటికల్ సర్కిల్లో టాక్ వినిపిస్తుంది. మరోవైపు.. జాగృతి రన్ అవుతున్న సమయంలోనే పెద్ద మొత్తంలో జాగృతి ఫండ్ వసూల్ చేశారని ఆరోపణలున్నాయి. అంత పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేసి వాటిని ఎటువైపు మళ్లించారనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయట. కమిటీల ఏర్పాటు మాటెలా ఉన్నా.. వసూలైన ఎమౌంట్‌కు లెక్కాపత్రాల సంగతేంటని కొందరు ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఢిల్లీ లిక్కర్ కేసులో బెయిల్‌పై విడుదలైన కవిత? కొన్ని రోజుల నుంచి పూర్తి స్థాయి విశ్రాంతి తీసుకుంటున్నారు. ఆమె దీపావళి పండుగ తర్వాత యాక్టివ్ అవుతారని ఆమె వర్గీయులు చెబుతున్నారట. కొత్త కమిటీల ఏర్పాటుతో పాటు పాత ఫండింగ్ విషయంలో తలెత్తిన ప్రశ్నలకు కవిత ఏ విధంగా సమాధానం చెబుతారో చూడాలి.

# తెలంగాణలో మయోనైజ్ బ్యాన్

-మొదటిపేజీ తరువాయి

తీసుకున్నట్లుగా తెలుస్తోంది. సాధారణంగా ఈ మయోనైజ్‌ను ఎక్కువగా మండి బిర్యానీ, కబాబ్‌లు, పిజ్జాలు, బర్గర్లు, శాండ్‌విచ్‌లు, ఇతరత్రా ఆహార పదార్థాల్లో చెట్నీలా వేసుకుని తింటున్నారని, చాలా చోట్ల దీనిలో కల్తీ జరుగుతోందని ఆయన వివరించారు. గుడ్డులోని పచ్చసొన, నిమ్మరసం, నూనె, ఉప్పుతో తయారు చేస్తారని, ఇది ఉడికించని పదార్థం కావడం వలన హానికర బ్యాక్టీరియా త్వరగా అభివృద్ధి చెందుతుందని అధికారులు తెలిపారు. హైదరాబాద్ బంజారాహిల్స్ నందినగర్, సింగాడకుంట బస్తీ, గౌరిశంకర్‌కాలనీలలో గత శుక్రవారం జరిగిన సంతలో 'ఢిల్లీ హాట్ మోమోస్' దుకాణంలో విక్రయించిన నాన్‌వెజ్‌మోమోస్, వాటితో పాటు ఇచ్చిన మయోనైజ్, చట్నీని బస్తీకి చెందిన రేష్మబేగం అనే మహిళ, ఆమె పిల్లలు రుమ్మా, రఫియాలు తిన్నారు. అదేరోజు రాత్రి ముగ్గురికీ విరోచనాలు, వాంతులు అయ్యాయి. పిల్లలిద్దరినీ హాస్పిటల్లో చేర్చగా తల్లి ఇంట్లోనే ఉంది. రేష్మబేగం (31) ఆరోగ్య పరిస్థితి విషమించడంతో నిమ్స్ హాస్పిటల్కు తరలిస్తుండగా మార్గ మధ్యలోనే మరణించింది. గతంలో అల్వాల్‌లోని గ్రిల్ హౌజ్ హోటల్‌లో నాసిరకమైన మయోనైజ్‌ను తిన్న కొందరు యువకులు ఇటీవల హాస్పిటల్ పాలయ్యారు. ఈ కేసులో పోలీసులు ఇవాళ మోమోస్ విక్రయించిన ఇద్దరు వ్యక్తులను అరెస్ట్




చేశారు. ఇటీవల జరిగిన ఘటనలతో బల్దియా ఆహార కల్తీ నియంత్రణ విభాగం అప్రమత్తమైంది. ఎన్నిసార్లు చెప్పినప్పటికీ హోటళ్లు తీరు మారట్లేదంటూ ప్రభుత్వానికి లేఖ రాసింది. ఈ మేరకు ఆ పదార్థాన్ని నిషేధించేందుకు అనుమతి కోరింది. ఓ మహిళ మోమోస్ తిని మరణించిందంటే బయట భోజనం ఎంత ప్రమాదకరమో అర్థమవుతుంది. మృతి చెందిన మహిళతో పాటు అదే దుకాణంలో మోమోస్ కొని తిన్న మరో 50 మంది తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. మృతి చెందిన మహిళతో పాటు ఆమె ఇద్దరు కుమార్తెలు కూడా మోమోస్ తిని తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు మోమోస్ విక్రయదారుడిని అదుపులోకి తీసుకున్నారు. సరే, ఇప్పుడు మోమోస్ ఒకరిని ఎలా చంపగలవు అనే ప్రశ్న తలెత్తుతుంది? ఈ రోజు ఈ వార్తలో దీని గురించి వివరంగా తెలుసుకుందాం. మోమోస్‌ను తయారు చేయడానికి శుభ్రమైన, మంచి పదార్థాలను ఉపయోగించకపోతే ఫుడ్ పాయిజనింగ్ ప్రమాదం పెరుగుతుంది. ఇది కాకుండా, కలుషితమైన నీరు, కుళ్ళిన మాంసం లేదా చెడిపోయిన కూరగాయలను మోమోస్ తయారీలో ఉపయోగించినట్లయితే, వినియోగదారుడు సెప్టిక్ షాక్‌కు గురవుతారు. ఈ పరిస్థితిలో సాల్మోనెల్లా లేదా ఇ.కోలి బ్యాక్టీరియా శరీరంలోకి ప్రవేశిస్తుంది. ఇది ప్రాణాంతకం కావచ్చు. మోమోస్ తయారీలో సరైన పదార్థాలను ఉపయోగించినప్పటికీ, సరిగ్గా ఉడికించకపోయినా, అది ప్రాణాంతకంగా మారవచ్చు. నిజానికి, సాధారణంగా మోమోస్‌లో నింపడానికి ఉపయోగించే పచ్చి లేదా తక్కువగా ఉడికించిన మాంసం ఆరోగ్యానికి ప్రమాదకరం. అటువంటి పరిస్థితిలో, మోమోస్ సరిగ్గా ఉడకకపోతే, వాటిని తినే వ్యక్తి గ్యాస్ట్రోఎంటెరిటిస్ బారిన పడతాడు. దీని కారణంగా, శరీరంలో ఇన్ఫెక్షన్ వ్యాప్తి చెందుతుంది. రోగి వాంతులు, విరేచనాలు, తీవ్రమైన నొప్పితో బాధపడవచ్చు. సకాలంలో చికిత్స అందకపోతే, మోమోస్ తినే వ్యక్తి చనిపోవచ్చు. ఇది కాకుండా, మోమోస్ తయారీలో ఉపయోగించే మసాలా దినుసులు కల్తీ అయితే, అది మోమోస్ తినే వ్యక్తి మరణానికి కూడా దారి తీస్తుంది. అతను చనిపోకపోయినా, అతను తీవ్ర అనారోగ్యానికి గురవుతాడు.

# మహారాష్ట్రకు రేవంత్.. భట్టికి జార్ఖండ్.

**హైదరాబాద్ :** అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న రెండు రాష్ట్రాల్లో స్టార్ క్యాంపెయినర్లుగా తెలంగాణ సీఎం, ఉప సీఎం లకు హైకమాండ్ బాధ్యతలు ఇచ్చింది. తెలంగాణతో సరిహద్దు పంచుకుంటున్న మహారాష్ట్ర ఎన్నికలకు రేవంత్ రెడ్డి స్టార్ క్యాంపెయినర్ గా వెళ్లనున్నారు. ఇప్పటికే అక్కడ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. ప్రచారం జోరందుకుంటోంది. త్వరలో రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచార షెడ్యూల్ ఉండే అవకాశం ఉంది. తెలంగాణ నుంచి వెళ్లిన ముంబైలో స్థిరపడిన తెలంగాణవాసులు లక్షల్లో ఉంటారు. ఇతర ప్రాంతాల తెలుగువారు కూడా ఎక్కువే. ఇక నాందేడ్‌తో పాటు హైదరాబాద్‌తో దగ్గరగా ఉండే ప్రాంతాల్లోనూ రేవంత్ ప్రచారం. చేసే అవకాశం ఉంది. కేసీఆర్ మహారాష్ట్రలో పార్టీ పెట్టి ఎంతో కొంత బలం చూపించాలనుకున్నది ఈ ప్రాంతాలపై నమ్మకంతోనే. కానీ ఆయనకు కాలం కలసి రాలేదు. తెలంగాణ, మహారాష్ట్రతో కలిపి యాభై లోక్ సభ సీట్లు సాధించాలనుకున్న ఆయన జీరో దగ్గరే ఆగిపోయారు. ఇప్పుడు తెలంగాణ నుంచే స్టార్ క్యాంపెయినర్‌గా రేవంత్ తమ పార్టీ విజయం కోసం మహారాష్ట్ర వెళ్తున్నారు. ప్రభుత్వంలో నెంబర్ టుగా ఉన్న డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కు కూడా హైకమాండ్ ప్రాధాన్యం ఇస్తోంది, ఆయనకు జార్ఖండ్ బాధ్యతలు ఇచ్చారు. అక్కడ రెండు విడతల్లో ఎన్నికలు జరుగుతున్నాయి. ఇప్పటికే మొదటి విడత ప్రచారం ఊపందుకుంది. అందుకే బట్టి ఇప్పటికే అక్కడ ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు.

## తెలంగాణకు కొత్త సీఎం కన్ఫామ్

**హైదరాబాద్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆ పార్టీ నేతలపై బీజేఎల్పీ నాయకుడు యేలేటి మహేశ్వర్ రెడ్డి సంచలన కామెంట్స్ చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడిన ఆయన.. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డికి అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదన్నారు. 2025 జూన్ నుంచి



డిసెంబర్‌లోగా తెలంగాణకు కొత్త ముఖ్యమంత్రి రాబోతున్నారని జోస్యం చెప్పారు యేలేటీ. కేరళలో ప్రియాంక గాంధీ నామినేషన్ వేసేటప్పుడు వెళ్లినా.. రేవంత్‌ను రాహుల్ గాంధీ కలవలేదన్నారు. ఢిల్లీలో మూడుసార్లు రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవడంతో.. ఖాళీగా తిరిగి వచ్చారన్నారు. దీనికి సంబంధించి పక్కా ఆధారాలు తన వద్ద ఉన్నాయని మహేశ్వర్ రెడ్డి చెప్పుకొచ్చారు. మూసీ అంశాన్ని ఒరిజినల్ కాంగ్రెస్ మంత్రులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని బీజేఎల్పీ నేత వ్యాఖ్యానించారు. ఇదే విషయాన్ని సదరు నేతలు ఎప్పటికప్పుడు అధిష్టానానికి చెప్తున్నారని పేర్కొన్నారు. నేరుగా కొంత మంది, మెయిళ్ల ద్వారా కొంతమంది, ఇతర మార్గాల ద్వారా మరికొంత మంది చేరవేస్తున్నట్లు మహేశ్వర్ రెడ్డి తెలిపారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక భారీగా వసూళ్లకు పాల్పడుతున్నారని మంత్రులు, అధిష్టానం నమ్ముతుందని.. ఇది సాధారణ ప్రజల్లోకి సైతం చేరిందన్నారు. సెలక్షన్, కలక్షన్, కరప్షన్ అనేది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విధానమని కాంగ్రెస్ హైకమాండ్‌కు ఆధారాలతో సహా వెళ్లినట్లు తమకు పక్కా సమాచారం ఉందన్నారు మహేశ్వర్ రెడ్డి. మూసీ, హైడ్రా మీద కాంగ్రెస్ అధిష్టానానికి అనేక అనుమానాలు ఉన్నాయని మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి.. వైఎస్ఆర్ కంటే ప్రమాదకరం అనే భావనలో కాంగ్రెస్ హైకమాండ్ ఉందన్నారు. రేవంత్ రెడ్డి సెల్ఫ్ ఎజెండా మీద మాజీ కేంద్ర మంత్రి పల్లం రాజు పూర్తి నివేదికను సోనియా గాంధీకి అందజేశారన్నారు. లక్షా యాభై వేల కోట్లతో మూసీ ప్రాజెక్టు అంశాన్ని పార్టీ అధిష్టానం వద్ద రేవంత్ రెడ్డి దాచిపెట్టారన్నారు. అనేక సందర్భాల్లో సీఎం, డిప్యూటీ సీఎం పరస్పర విరుద్ధమైన ప్రకటనలు ఇచ్చారని బీజేఎల్పీ నేత గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మూసీకి లక్షా యాభై వేల కోట్లు అని చెప్తే.. భట్టి విక్రమార్క దాన్ని ఖండించారని గుర్తు చేశారు. మూసీ, హైడ్రాల అంశంలో భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డిల వ్యాఖ్యలు ఒకలా ఉంటే.. సీఎం రేవంత్ మాత్రం మరోలా మాట్లాడుతున్నారని విమర్శించారు.

**ఆ ముగ్గురిలో ఎవరో ఒకరు సీఎం..**

త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి ఊడిపోవడం ఖాయం అని జోస్యం చెప్పారు బీజేఎల్పీ నేత. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలలో ఎవరో ఒకరు ముఖ్యమంత్రి అవుతారని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇక ఎమ్మెల్యేల ఫిరాయింపుల అంశం కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి తలనొప్పిగా మారిందన్నారు. కాంగ్రెస్ నుంచి ఐదుగురు ఎమ్మెల్యేలు కేసీఆర్‌కు టచ్‌లో ఉన్నారని మహేశ్వర్ రెడ్డి చెప్పుకొచ్చారు. జీవన్ రెడ్డి లాంటి సీనియర్ నేతలు సైతం రేవంత్ వైఖరిపై తీవ్ర ఆగ్రహంలో ఉన్నారన్నారు.

## బీఆర్ఎస్ హయాంలో విద్య వ్యవస్థ నాశనమైంది..

-మొదటిపేజీ తరువాయి

డైట్ కాస్మోటిక్ 40శాతం పెంచారని గుర్తుచేశారు. ఇవాళ(శుక్రవారం) తెలంగాణ సచివాలయంలో మంత్రి సీతక్క మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ... చరిత్రలో ఎన్నడూ లేని విధంగా విద్యార్థులకు 40శాతం చార్జీలను పెంచిన సీఎం



రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. డైట్ చార్జీలు ఏడేళ్లుగా, కాస్మోటిక్ చార్జీలు గత 16 సంవత్సరాలుగా పెరగలేదని అన్నారు. ఏడు సంవత్సరాల క్రితం డైట్ చార్జీలు కొంచెం పెంచి.. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రచారం చేసుకుందని మంత్రి సీతక్క మండిపడ్డారు. ఏడేళ్లుగా ధరలు విపరీతంగా పెరిగాయని.. అందుకు అనుగుణంగా డైట్, కాస్మోటిక్ ఛార్జీలు ఎందుకు పెంచలేదని ప్రశ్నించారు. డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచకపోవడంతో పిల్లలు అర్ధాకలితో ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్లు కేసీఆర్ అధికారంలో ఉండి టాయిలెట్స్ కట్టలేదని..తాగునీరు, మౌలిక వసతులు కల్పించలేదని ధ్వజమెత్తారు. ఈ సమస్యలను గుర్తించిన సీఎం రేవంత్ రెడ్డి పాఠశాలల్లో మౌలిక సదుపాయల కల్పన కోసం ప్రత్యేక దృష్టి పెట్టారని మంత్రి సీతక్క అన్నారు. డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచడంతో 7.65 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి జరగనుందని వివరించారు. పిల్లలకు కడుపునిండా భోజనం పెట్టాలని పెరిగిన ధరలకు అనుగుణంగా డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచిన సీఎం రేవంత్‌రెడ్డికు ధన్యవాదాలు తెలిపారు. ఇక హాస్టల్ విద్యార్థులు అర్ధాకలితో అవస్థలు పడాల్సిన అవసరం లేదని చెప్పారు. పెంచిన చార్జీలతో విద్యార్థులకు పోషకాహారం అందించాల్సిన బాధ్యత టీచర్లది, హాస్టల్ సిబ్బందిది అని తెలిపారు. హాస్టల్ విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీలు గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లిస్తామని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు.

## దీన్ని రాజకీయం చేయొద్దు...




కులగణన సర్వే సందర్భంగా కులం పేరును తప్పుగా నమోదు చేయించుకుంటే క్రిమినల్ చర్యలు తప్పవని బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ హెచ్చరించారు. కులగణన సందర్భంగా ఏ రకమైన తప్పుడు సమాచారం ఇచ్చినా... తప్పుడు సమాచారం నమోదు చేసుకున్నా చర్యలు తప్పవన్నారు. కరీంనగర్‌లో ఆయన మాట్లాడుతూ... కులగణన చాలా పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అన్ని కులాల సామాజిక ఆర్థిక పరిస్థితిని తెలుసుకుంటామన్నారు. దాదాపు 90 వేల ఎన్యుమరేటర్లు కులగణన ప్రక్రియలో పాల్గొంటున్నట్లు చెప్పారు. దీనిని రాజకీయం చేయవద్దని... ఎలాంటి అపోహలు సృష్టించవద్దని విజ్ఞప్తి చేశారు. కులగణనతో బీసీలే కాదు... ఎవరు ఎంతమంది ఉన్నారో లెక్క తేలుతుందని వెల్లడించారు. రిజర్వేషన్‌లో తమను వేరే గ్రూప్‌లకు మార్చాలని పలు కులాలు కోరుతున్నాయని, దీనిని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామన్నారు. కేటీఆర్ చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే వివరాలు ఏమయ్యాయో దేవుడికే తెలియాలన్నారు. జనాభాలో బీసీలు 52 శాతం ఉన్నారని చెప్పుకుంటున్నామని, అది నిరూపించడానికి ఈ సర్వే కీలకమన్నారు. కులగణనతో బీసీలతో పాటు అన్ని కులాల జానాభా లెక్కలు, వారి ఆర్థిక స్థితిగతులు తెలుస్తాయన్నారు. ఒత్తిళ్లకు లొంగకుండా తమ దృష్టికి వచ్చిన అన్ని విషయాలనూ పొందుపరుస్తామన్నారు. కులగణన నేపథ్యంలో అన్ని కుల సంఘాలు కీలక పాత్రను పోషించాలన్నారు. సర్వే సక్రమంగా జరగాలంటే అందరి సహకారం ఉండాలన్నారు. తమకు న్యాయస్థానాలపై గౌరవం ఉందని, కోర్టులు సూచించినట్లే తాము ముందుకు వెళతామన్నారు. న్యాయనిపుణుల సలహా మేరకు నవంబరు 13 వరకు ప్రజాభిప్రాయ సేకరణ కొనసాగిస్తామన్నారు. ప్రజాభిప్రాయ సేకరణలో వివిధ రకాల విజ్ఞప్తులు వస్తున్నాయని, ఎప్పుడూ వినపడని కులాల పేర్లు కూడా వస్తున్నాయన్నారు. అనాథలకు ప్రత్యేక రిజర్వేషన్లు ఉండాలనే డిమాండ్లు కూడా వినిపిస్తున్నట్లు చెప్పారు.

# పగడ్బందీగా సమగ్ర కుటుంబ సర్వే..







**అన్ని అంశాలనూ చేర్చండి..**
**సామాజిక,ఆర్థిక కులగణన సర్వేపై**
**రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె.రవికుమార్ దిశానిర్దేశం**

**రాజేంద్రనగర్,నవంబర్ 01** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక సర్వే ప్రక్రియలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె.రవికుమార్ తెలిపారు.రాజేంద్రనగర్ సర్కిల్ లోని రాయల్ హయాత్ కన్వెన్షన్‌లో ఎన్యుమరేషన్ బ్లాక్ సూపర్‌వైజర్లు, ఎన్యూమరేటర్లకు శిక్షణ తరగతు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె.రవికుమార్ అధికారులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె.రవికుమార్ మాట్లాడుతూ...ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాలను ఈ సర్వేలో సేకరిస్తామని అన్నారు.వివరాల సేకరణలో గోప్యత,నైతిక ప్రమాణాలు పాటించాలని, కేటాయించిన బ్లాక్ లో అన్ని కుటుంబాలను ఖచ్చితంగా నమోదు చేయాలని దిశా నిర్దేశం చేశారు.ఇంటి నంబర్,ఇంటి యజమాని పేరు ఇతర వివరాలు సేకరించిన అనంతరం స్టిక్కర్ ను ఇంటి గోడపై అతికించాలని తెలిపారు. ఎన్యుమరేటర్లు మార్గదర్శకాల ను అనుసరించి సర్వే నిర్వహించాలని సూచించారు.సర్వే ఉద్దేశ్యం ప్రజలకు అవగాహన కల్పించాలని,సూపర్వైజర్లు క్షేత్రస్థాయిలో ఎన్యుమరేటర్ల పనితీరును పర్యవేక్షించి అవసరమైన సహాయాన్ని అందించాలని తెలిపారు.సర్వేలో వివరాల సేకరణ అనంతరం ఎన్యుమరేటర్లు అందించిన పూర్తి సమాచారాన్ని నిష్ణాతులైన డాటా ఎంట్రీ ఆపరేటర్ల ద్వారా ఎలాంటి పొరపాట్లు లేకుండా నిర్ణీత నమూనాలో వివరాలు నమోదు చేసేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు.ఒక్క రోజులో 10 కుటుంబాలకు తగ్గకుండా వివరాలు సేకరించాలని,సర్వే ప్రక్రియలో రోజువారి పురోగతిని అదే రోజు సాయంత్రం 6 గంటలకు లోపు ప్రణాళిక శాఖకు అందించాలని తెలిపారు.నిర్ణీత సమయంలో పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని వెల్లడించారు.సర్కిల్ లో నిర్వహించనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా.నమోదు వివరాలు పక్కాగా ఉన్న తర్వాత నే పంపించాలని అధికారులను సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె.రవికుమార్ ఆదేశించారు. సర్వేను ఎంత బాధ్యతగా..వేగవంతంగా చేస్తున్నారో..అదే విధంగా ఎంపిక చేసిన ప్రతీ కుటుంబం వివరాలను కూడా అంతే బాధ్యతగా, పక్కాగా చెక్ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏసి అశోక్ సామ్రాట్,టౌన్ ప్లానింగ్ ఏసిపి శ్రీధర్,నోడల్ అధికారి ఏఎంసీ జయప్రకాష్,సర్కిల్ స్థాయి మాస్టర్ ట్రైనర్లు డాక్టర్ శ్రీకాంత్,డా.వసీం, ఎన్యుమరేటర్లు,సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోపాటు శిక్షణ ఎంతో అవసరం





**రామాయంపేట,నవంబర్01(సూర్యరేఖ)** చదువుతోపాటు ఆన్ జాబ్ శిక్షణ ఎంతో అవసరమని రామాయంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ హిమ జ్యోతి అన్నారు.శుక్రవారం రామాయంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఒకేషనల్ విద్యార్థులకు ఆన్ జాబ్ శిక్షణపై ఓరియంటేషన్ తరగతి నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..రెండు నెలల పాటు ఆన్ జాబ్ శిక్షణ ఉంటుందన్నారు.అక్కడ ప్రతి అంశంపై పూర్తి అవగాహన కల్పించుకోవాలని చెప్పారు.పాఠ్యపుస్తకాల కంటే ఆన్ జాబ్ శిక్షణతో ఎంతో అనుభవం వస్తుందన్నారు. వృత్తివిద్య కోర్సులు చదివిన విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. శిక్షణలో ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా క్రమ శిక్షణతో రెండు నెలలు చదువుతున్న కోర్సుపై పూర్తి అవగాహన కల్పించుకోవా లని ఆమె సూచించారు. కళాశాలలో ఒకేషనల్ చదువుతున్న ఎలక్ట్రికల్,అకౌంటెంట్ టాక్సియేషన్, ఆఫీస్ అసిస్టెంట్ షీప్ విద్యార్థులు వారి కోర్సుకు సంబంధించిన అంశాలపై పూర్తిస్థాయి లో ప్రాక్టికల్ గా అవగాహన కల్పించుకోవాలని చెప్పారు. కోర్సు పూర్తి చేసిన తర్వాత స్వయం ఉపాధితో పాటు ప్రైవేట్ ప్రభుత్వ రంగాలలో ఉద్యోగ అవకాశాలు ఉంటాయ న్నారు.రెండు నెలల పాటు ఆన్ జాబ్ శిక్షణ విజయ వంతంగా ముగించుకోవాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో ఒకేషనల్ అధ్యాపకులు జంగం బాల ప్రకాష్, శ్రీనివాస్ శ్రీనివాసచారి, నర్సింలుగౌడ్,అశోక్ గౌడ్, శ్రీదేవి ఉన్నారు.

# పారిశుధ్యంపై దృష్టి సారించాలి

**రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె.రవికుమార్**




**రాజేంద్రనగర్,నవంబర్ 01** పారిశుధ్యంపై అధికారులు దృష్టి సారించాలని రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కలెక్టర్ కె.రవికుమార్ అన్నారు.శుక్రవారం దీపావళి పర్వదినం సందర్భంగా రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అత్తాపూర్ డివిజన్ పరిధిలో సర్కిల్ కమిషనర్ పారిశుధ్య నిర్వహణ పై విస్తృతంగా పర్యటించి పరిసరాలను పరిశీలించారు. దీపావళి సందర్భంగా ఆపాకాయలు పేల్చిన వస్తువులు ఎప్పటికప్పుడు తొలగించాలని సిబ్బందికి ఆదేశించారు. కాలనీలలో పారిశుధ్యంపై పరిశీలించి అధికారులతో పలు సూచనలు చేశారు. పారిశుధ్య నిర్వహణపై అధికారులు హేమరపాటుగా ఉండ కూడదని నిర్లక్ష్యం విడి పరిసరాలను పరిశుభ్రంగా ఉండేందుకు ప్రజలతో కలిసి భాగస్వాములు అయ్యేవిధం గా చూడాలన్నారు. బస్తీలలో ప్రజలకు అవగాహన కార్యక్రమాల కల్పించాలన్నారు. ప్రధాన కూడళ్ల వద్ద,ఇంటి పరిసరాల్లో చెత్త నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలన్నారు.పరిసరాలను ఎప్పటికప్పుడు తొలగించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# సంపాదకీయం

## కానరాని మీడియా స్వేచ్ఛ

ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభమైన మీడియా రంగానికి కష్టకాలం దాపురించింది. మీడియా కు స్వేచ్ఛ, జర్నలిస్టులకు రక్షణ ఎండ మావులే అవుతు న్నాయి. గత కొన్నేళ్లలో ప్రపంచం లోని పలు దేశాలలో దాదాపు వెయ్యి మంది జర్నలిస్టులు విధి నిర్వహణలో హత్యకు గురయ్యారు. మన దేశం లోనూ హత్యలకు, చిత్ర హింసలకు, దాడులకు గుర వుతున్న సంఘటనలు లేక పోలేదు. మే 3వ తేదీ "ప్రపంచ పత్రికా స్వేచ్ఛాదినం", నవంబరు 2న "జర్నలిస్టులపై నేరాలు చేసిన వారిని శిక్షించకుండా వదల వద్దని కోరే అంతర్జాతీయ దినం", నవంబరు 16న "భారత పత్రికా దినం". ఇలా ఎన్ని దినోత్సవాలు జరిపినా పరిస్థితులలో మార్పు రాక పోవడం విచారకరం. జర్నలిస్టులకు రక్షణ చర్యలు తీసుకోక పోవడం బాధాకరం. నవంబరు 2వ తేదీ దినం విషయానికి వస్తే అంతర్జాతీయ భావ ప్రకటనా స్వేచ్ఛ పరస్పర మార్పిడి ' (ఇంటర్నేషనల్ ఫ్రీడమ్ ఆఫ్ ఎక్స్‌ప్రెషన్ ఎక్స్చేంజ్ – ఐఎఫ్ఇఎక్స్) అనే ఒక ప్రపంచ పౌర సంస్థల యంత్రాంగం ప్రతి ఏడాది నవంబరు 2న 'జర్నలిస్టులపై నేరాలు చేసిన వారిని శిక్షించకుండా వదల వద్దని కోరే అంతర్జాతీయ దినం' 2011లో నిర్ణయించింది. ఆ తేదీని ఎందుకు ఎంచుకున్నారంటే 2009 నవంబరు 23న ఫిలిప్ప యిన్స్ లోని మాగుయిండానా ప్రాంత గవర్నర్ ఎన్నికలో ఒక అభ్యర్థి నామినేషన్ పత్రాలు దాఖలు చేసే కార్యక్రమంలో పాల్గొనేందుకు కొందరితో పాటు, వార్తా సేకరణకై పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు కూడా వెళ్లారు. వారి వాహన శ్రేణిపై విరుచుకు పడిన సాయుధ ముఠా, వారందరినీ అభ్యర్థి మద్దతు దారులుగా భావించి కిడ్నాప్ చేసి కాల్చి చంపింది. ఈ దారుణ కాండలో 58 మంది మరణించగా వారిలో 34 మంది జర్నలిస్టులే వున్నారు. 2013లో ఐఎఫ్ఇఎక్స్ సభ్యులు, భావ ప్రకటనా స్వేచ్ఛను కోరుకొనే పౌరసమాజ కార్యకర్తల వినతి, పరిస్థితి తీవ్రత మేరకు 2013 డిసెంబరులో ఐక్యరాజ్య సమితి 70వ వార్షికోత్సవం సందర్భంగా జనరల్ అసెంబ్లీ ఒక తీర్మానాన్ని ఆమోదించి నవంబరు రెండవ తేదీని 'జర్నలిస్టులపై నేరాలు చేసిన వారిని శిక్షించకుండా వదల వద్దని కోరే అంతర్జాతీయ దినం' పాటించాలని నిర్ణయించింది. అదే సంవత్సరం నవంబరు రెండున మాలీ దేశంలో వార్తల సేకరణకు వెళ్లిన ఇద్దరు ఫ్రెంచి జర్నలిస్టులు ఘిస్‌లైన్ డ్యూపాంట్, క్లాడె వెర్లోన్‌లను హత్య చేశారు. అప్పటి నుంచి జర్నలిస్టుల మీద నేరాలు చేసిన వారెవరినీ వదలవద్దంటూ ఐఎఫ్ఇఎక్స్ సంస్థ ప్రతి ఏటా కార్యక్రమాలు నిర్వహిస్తున్నది. ఏటా ఆ రోజు ఐరాస సభ్య దేశాలు తమ దేశాలలోని జర్నలిస్టుల కేసులను సమీక్షించాలని, దోషులకు శిక్షలు పడేవిధంగా చర్యలు తీసుకో వాలని నివేదికలు ప్రకటించాలని యునెస్కో సభ్యదేశాలకు లేఖలు రాయటమే గాకుండా ప్రతి సంవత్సరం ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నది. స్వాతంత్ర్యానికి ముందు కూడా మీడియాలో రెండు తరగతులు వుండేవి. ఒకటి స్వాతంత్ర్య లక్ష్యం కోసం ప్రధానంగా పని చేసినవి, రెండవ తరగతి బ్రిటీష్ సామ్రాజ్య వాదులతో ఘర్షణ పడకుండా స్వామికార్యం, స్వకార్యం నెరవేర్చు కొనేవి. తరువాత దేశ మీడియాలో ఆగీత చెరిగి పోయింది. ప్రజల కోసం, ప్రజల సమస్యల మీద కేంద్రీకరణ లేదు. ఎవరు అధికారంలో వుంటే వారి భజనచేస్తూ లాభార్జనే ప్రధాన వ్యాపకంగా మారింది. అందుకోసం వార్తను, దృశ్యాన్ని వ్యాపార సరకులుగా మార్చి వేశారు. స్వాతంత్ర్యానికి ముందు బ్రిటీష్ వారిని వ్యతిరేకిస్తూ పత్రికలు పెట్టిన ఎందరో తమ ఆస్తులను ఫణంగా పెట్టారు. ప్రస్తుతం అధిక సంఖ్యాక పత్రికలు,చానళ్లు లాభాల కోసం నడుస్తున్నవే. మా పత్రిక ధర మీరు కొనే సమోసా కంటే తక్కువే అని గతంలో ఒక మీడియా సంస్థ ప్రచారం చేసుకుంది. ఇప్పటికీ పత్రికలు సమోసా కంటే తక్కువ ధరలకే లభిస్తున్నాయి. ఒక్క పత్రికలు తప్ప ప్రపంచంలో ఏ వస్తువూ తయారీ ధరకంటే తక్కువకు లభ్యం కావటం లేదు. దీని అర్థం వాటి నిర్వాహకులు తనకు తగిన ఆదాయం, లాభాలు లేకుండా నడుపుతున్నారనా? టీవీ ఛానల్స్ కూడా అంతే. కొన్ని పార్టీలు, వాటి నేతలు, వ్యాపార సంస్థల వార్తలను ఇస్తే ఏదో మార్గంలో కాసులు కురుస్తాయి. కొన్నింటికి మాత్రమే ఎలాంటి ప్రతిఫలమూ వుండదు. అందుకే నేడు నూటికి తొంభై తొమ్మిది సంస్థలు మాకేమిటి అన్నట్లుగా వ్యవహరిస్తున్నాయి. అలాంటి వాటికి భావ ప్రకటనా స్వేచ్ఛ వుంటేనే లేకపోతేనేం. నేడు మీడియా సంస్థలను డబ్బులు సంపాదించే పెట్టుబడి దారులు నడుపుతున్నారు తప్ప సంపాదకులకు ఎలాంటి స్వేచ్ఛ లేకుండా పోతోంది. సంపాదన, అధికారం ధ్యేయాలైన మీడియా నిర్వాహకులు వార్తలను అమ్ము కోవటానికి ఏమాత్రం వెనకాడటం లేదు. ఈ కారణంగానే గతంలో, ప్రస్తుతం ఎవరు అధికారంలో వున్నా మీడియాను పూర్తిగా తమ చెప్పుచేత ల్లోకి తీసుకొనేందుకు ప్ర యత్నించడం కొనసాగుతున్నది. లొంగని వాటి ఆర్థిక మూలాలను దెబ్బ తీసేందుకు, తద్వారా వాటి మూతకు ప్రయతాలు జరుగడం నిత్య కృత్యమే. మీడియా స్వేచ్ఛకు కలుగుతున్న హాని గురించి ఒక్క మాట కూడా రాయలేని నిస్సహాయ సంపాదకులను నేడు మనం చూస్తున్నాం. ఫోర్త్ ఎస్టేట్‌గా మన్ననలను పొందిన మీడియా రియలెస్టేట్‌గా మారిపోయిందనే ఆరోపణలు నిత్యం వినాల్సి వస్తోంది. మీడియా యజమానులు, రాజకీయ నేతలకు మధ్య వున్న గీత దాదాపుగా చెరిగి పోయింది. ఒకరి ప్రయోజనాలను ఇంకొకరు కాపాడు కుంటున్నారు. కొందరు రాజకీయ నేతలు స్వయంగా మీడియా సంస్థలను ఏర్పాటు చేసుకున్నారు. అధికారంలో వున్నపుడు దానిని అడ్డుపెట్టుకొని లాభాలు సంపాదించటం, ప్రతిపక్షంలో వున్నపుడు వాటినే పెట్టుబడిగా పెట్టి నిలుపుకోవటం గతంలో జరుగుతున్నదే. ఇప్పుడు రాజకీయ నేతలు, వారి కనుసన్నలలో మెలిగే మీడియా సంస్థలు ఎక్కడ అధికారం వుంటే ఆవైపే చేరటం రివాజుగా మారింది. దేశంలోని గుత్త పెట్టుబడిదారీ సంస్థలు మీడియా రంగంలో ప్రవేశించటంతో పత్రికా స్వేచ్ఛ హరించుకు పోతున్నది. పాలక పక్షాలు స్వార్థమే పరమార్థంగా వ్యవహరిస్తున్నా యన్నది స్పష్టం. గతంలో కాంగ్రెస్ అత్యవసర పరిస్థితిని ప్రకటించి మీడియా వార్తలపై ప్రత్యక్ష సెన్సార్‌షిప్ విధించింది. ఇప్పుడు అదే కాంగ్రెస్ లేదా బిజెపి వాటితో జట్టుకట్టే పాలకవర్గ ప్రాంతీయ పార్టీలు మీడియా మీద పరోక్ష సెన్సార్‌ను అమలు జరుపు తున్నాయి. వారికి ఇష్టం లేని వార్త అసలు రాక పోవటం లేదా కనిపించీ కనిపించ కుండా ఒక మూలన పడ వేయటమో జరుగుతోంది. తమ విధానాలను ప్రశ్నించిన మీడియా సంస్థలకు ప్రకటనలు నిలిపి వేయటం, టీవీ ఛానల్స్ అయితే కేబుల్ నిర్వాహకులను బెదిరించి ఛానల్స్ ప్రసారాలను అడ్డు కోవటాన్ని చూస్తున్నాం. మన దేశంలో గత కొన్నేళ్లుగా కుహనా వార్తలు సామాజిక మాధ్యమాన్ని ముంచెత్తు తున్నాయి. నిజం మూడు అడుగులు వేసే లోగా అబద్ధం ముప్పై అడుగుల ముందు వుంటోంది. అవన్నీ ఒక పథకం ప్రకారమే వెలువడు తున్నాయి. ఏది నిజమో ఏది కాదో తెలుసుకో లేని గందరగోళంలో జనాన్ని పడ వేసేందుకు, నిజాన్ని కూడా ఒక పట్టాన నమ్మకుండా చేసేకుట్ర దీనిలో వుంది. రెండవ ప్రపంచ యుద్ధంలో హిట్లర్ ప్రభుత్వంలో మంత్రిగా వున్న గోబెల్స్ ఒక అబద్ధాన్ని వందసార్లు చెబితే నిజమై కూర్చుంటుంది అన్న సూత్రంతో పని చేశాడు. ఇప్పుడు మనిషి మనిషికీ ఇంటర్నెట్ అందుబాటు లోకి రావటంతో గోబెల్స్‌లు వికటాట్టహాసం చేస్తున్నారు. వెనుకా ముందూ చూడకుండా వాట్సప్, ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాల్లో వచ్చిన సమాచారాన్ని ప్రతి ఒక్కరూ ఇతరుల మీద ఎత్తి పోస్తున్నారు. అవాస్తవాలు, వక్రీకరణలు ప్రచారం చేస్తూ, నకిలీలను నిజమైనవిగా చిత్రించటం మనకు నిత్యం అనుభవైక వేద్యమే. ప్రధాన స్రవంతి మీడియా సంస్థలు కూడా ఇందుకు తమవంతు తోడ్పాడును అందిస్తున్నాయి. అందువలన నిజమైన వార్తలు, నిజమైన పత్రికా, మీడియా స్వేచ్ఛ అంటే జనం కూడా గందర గోళానికి గురి అవుతున్నారు. మన దేశంలో 1956లో ఏర్పాటు చేసిన తొలి ప్రెస్ కమిషన్ సిఫార్సుల మేరకు 1966 నవంబరు 16న ప్రెస్ కౌన్సిల్ ఏర్పడింది. ఆ రోజును జాతీయ పత్రికా దినంగా పాటిస్తూ 1997 నుంచి ప్రెస్ కౌన్సిల్ ప్రతి ఏటా కార్యక్రమాలు నిర్వహిస్తున్నది. స్వేచ్ఛాయుతమైన, జవాబుదారీ తనంతో కూడినదిగా మీడియా వుండాలనే లక్ష్యాన్ని ప్రకటించారు. ఆచరణలో స్వేచ్ఛను హరించే వారిని, అడ్డగోలుగా వ్యవహరించే మీడియా సంస్థలనూ సరైన దారిలో పెట్టటంలో ప్రెస్ కౌన్సిల్ చేష్టలు ఉడిగి ఉంది. ఘటనలపై విచారణలు జరపటం, సిఫార్సులు చేయటం, సుభాషితాలు చెప్పటం తప్ప దానికి ఎలాంటి అధికారాలు లేవు. దేశంలో ప్రెస్ కౌన్సిల్ నేడు ఏమీ చేయలేని స్థితిలో ఉంది. అటు తప్పు చేసిన యాజ మాన్యాలను, ఇటు మీడియా స్వేచ్ఛను హరిస్తున్న ప్రభుత్వాలను నిలదీయలేని సంకట స్థితిలో వుంది. ప్రెస్ కౌన్సిల్‌కు, ప్రజాస్వామ్య పద్ధతుల్లో ప్రతినిధుల ఎంపిక జరగాలని, తగిన అధికారాలు ఇవ్వాలన్న న్యాయమైన డిమాండ్లను ఎవరూ పట్టించు కోవటం లేదు.

# నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ





**పెద్దపల్లి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ**

**పెద్దపల్లి,నవంబర్01(సూర్యరేఖ)** ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం జిల్లాలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహించాలని పెద్దపల్లి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ అన్నారు.శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ రామగుండంలోని సింగరేణి కమ్యూనిటీ హాల్ లో సామాజిక ఆర్థిక రాజకీయ కుల సర్వేకు సంబంధించి శిక్షణ,మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ మాట్లాడుతూ. ప్రతి ఎన్యుమరేటర్ తనకు కేటాయించిన ఎన్యుమరేషన్ బ్లాక్ పరిధిలో సర్వే సకాలంలో పూర్తి చేసేందుకు ప్రణాళికలు తయారు చేసుకోవాలని,సర్వే షెడ్యూల్ ప్రజలకు ముందస్తుగా అందజేయాలని,సర్వే సమయంలో కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు రేషన్ కార్డ్ ధరణి పాస్ పుస్తకాలు అందుబాటులో ఉంచుకునేలా ప్రచారం చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో రామగుండం మున్సిపల్ కమిషనర్,రామగుండం తహసిల్దార్ కుమారస్వామి, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షం అపార నష్టం..



**నిజాంపేట,నవంబర్01(సూర్యరేఖ)** మండల వ్యాప్తంగా గత రెండు రోజులుగా భారీ వర్షాలు కురవడం జరిగింది.ఈ మేరకు నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో రెండు గంటల ప్రాంతంలో అకస్మాత్తుగా భారీ వర్షం కురవడంతో వరి ధాన్యం ఆరబెట్టిన ధాన్యం వర్షం కురిసిన వరదలకు కొట్టుకపోవటం వల్ల రైతన్నలు బోరున విలపించారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి వారం రోజులు గడుస్తున్న వరి ధాన్యాన్ని తూకం వేయకపోవడంతో ఎండిన వడ్లు కూడా తడవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. అసలే వర్షానికి ముందు వరికోసి ధాన్యం ఎండకు ఆరబెట్టుకొని కాంట వేసే సమయంలో అకాల వర్షం వల్ల మళ్ళీ రైతుకు తీరని బాధనే మిగులుతుందంటున్నారు.ఇకనైనా ప్రభుత్వ అధికారులు స్పందించి ఎండిన వడ్లు వెంటవెంటనే తరలిస్తే ఇంత నష్టం జరిగేది కాదని రైతులు వాపోతున్నారు.రాబోయే రోజులలో ఎండిన వడ్లను తొందరగా తూకం వేసి ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించాలని రైతులు వేడుకుంటున్నారు.

## మైనంపల్లి రోహిత్ జన్మదిన సందర్భంగా జన్మదిన పాటను కానుక అందించిన కొడకంచి శివప్రసాద్ గౌడ్..




**శివంపేట్:నవంబర్ 01(సూర్యరేఖ)** మెదక్ శాసన సభ్యులు మైనంపల్లి రోహిత్ జన్మదిన సందర్భంగా కొడకంచి శివ ప్రసాద్ గౌడ్ ప్రెసెంటేషన్ చేసిన భైర్డే సీడి నిమైనంపల్లి హనుమంతరావుతో విడుదల చేయించారు. అనంతరం మైనంపల్లి రోహిత్ రావుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మైనంపల్లి రోహిత్ జన్మదిన సందర్భంగా ఆవిష్కరణ చేసిన సిడిని విని మైనంపల్లి హనుమంతరావు సంతోషం వ్యక్తం చేసారు..ఈ కార్యక్రమంలో శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్,మాజీ ఎంపీటీసీ జంగం వెంకటేష్, నర్సాపూర్ ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ సూర్యంచౌహన్, యువ నాయకులు కొడకంచి గణేష్ గౌడ్,ముద్దగల నర్సింలు,యూత్ నాయకులు భరత్ రెడ్డి,ప్రదీప్ గౌడ్,జంగం చిన్న, చింటూ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మీ నంబూలాద్రి స్వామిని దర్శించుకున్న పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు.





**పెద్దపల్లి,నవంబర్01(సూర్యరేఖ)** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం దేవునిపల్లి గ్రామంలో శుక్రవారం శ్రీలక్ష్మి నరసింహ నంబులాద్రి స్వామిని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు స్థానిక నాయకులతో కలిసి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముందుగా ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యేకు ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు.దర్శన అనంతరం ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వచనం చేశారు.ఆ తర్వాత గ్రామస్తులు ఎమ్మెల్యే ఘనంగా సత్కారించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటి సర్వే పకడ్బందీగా నిర్వహించాలి






**బెల్లంపల్లి,నవంబర్ 01(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహించాలని ఆర్డీవో హరికృష్ణ తెలిపారు.శుక్రవారం బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో సంబంధిత అధికారులు, సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో మున్సిపల్ చైర్మన్ జక్కుల శ్వేతతో కలిసి మాట్లాడారు.నవంబర్ 6 -20 వరకు ఇంటింటి సర్వే జరుగుతుందని పేర్కొన్నారు.అంతకుముందు లబ్ధిదారుల ఎంపిక చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆర్డీవో హరికృష్ణ,13వ వార్డు కౌన్సిలర్ బండి ప్రభాకర్, కౌన్సిలర్లు,మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు జన్మదిన వేడుకలు




**నిజాంపేట,నవంబర్01(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని శ్రీ రేణుక తల్లి ఆలయ ఆవరణలో శుక్రవారం యంగ్ డైనమిక్ లీడర్ మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు జన్మదినం సందర్భంగా ఎల్లమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు.ఆ అమ్మవారి కృపతో రానున్న రోజుల్లో రోహిత్ రావు మంత్రి పదవి పొందాలని నియోజకవర్గ ప్రజలకు మరెన్నో సేవానందించాలన్నారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు,జిల్లా కార్యదర్శి పంజా మహేందర్,మండల అధ్యక్షుడు మారుతి,పట్టణ అధ్యక్షులునసీరుద్దీన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముత్యంరెడ్డి, తాజా మాజీ సర్పంచ్లు అమరసేనారెడ్డి,కొమ్మాట సత్యనారాయణ, సత్యనారాయణ రెడ్డి,మధుసూదన్ రెడ్డి, వై.వెంకటేశం, లింగంగౌడ్, వెంకటేష్ గౌడ్,కొమ్మట బాబు, రామచంద్రనాయక్, మహేష్,బాజా రమేష్,మసుద్ అలీ మోహన్ రెడ్డి, ఆకుల బాలయ్య, రాజిరెడ్డి, వినోద్, అందే స్వామి, భాస్కర్ గౌడ్, జెల్లలక్ష్మణ్ గౌడ్,శ్రీకాంత్ గౌడ్, రాజగోపాల్, లింగు స్వామి, మెట్టువెంకట్, సులేమాన్, సూర్య, శ్రీనివాస్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## అదనపు కలెక్టర్ వేణుకు తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం శుభాకాంక్షలు..



**పెద్దపల్లి,నవంబర్01(సూర్యరేఖ)** నూతనంగా ఎన్నికైన పెద్దపల్లి జిల్లా తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు తూము రవీందర్,సెక్రెటరీ బ్రహ్మానంద రెడ్డి,ఇతర సంఘ సభ్యులంతా బుధవారం నూతనంగా జిల్లా అదనపు కలెక్టర్ బాధ్యతలు స్వీకరించిన (రెవిన్యూ ) డి.వేణు ను,ఏసిఎల్బి అరుణశ్రీని మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు అధికారులకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రెసిడెంట్ అలివేణి,కుమార్,షాజీద్ అలీ,అంజని,శ్రీనివాస్,మధు,శంకర్ యాదవ్,గంగా ప్రణవ్, సతీష్ పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధిని కృషి చేస్తా..

**బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్**



**బెల్లంపల్లి, నవంబర్01(సూర్యరేఖ)** బెల్లంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. బెల్లంపల్లి పట్టణంలోని మాజీ మున్సిపల్ ఛైర్ పర్సన్ సూరిబాబు నివాసంలో శుక్రవారం పార్టీ నాయకులతో ఎమ్మెల్యే గడ్డం వినోద్ సమావేశం నిర్వహించారు.పట్టణంలో నెలకొన్న సమస్యలు, చేయాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై దీర్ఘంగా చర్చించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... అందరి సహకారం తీసుకొని బెల్లంపల్లని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని వెల్లడించారు. నియోజకవర్గ అభివృద్ధికి మాకు ఎల్లప్పుడూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో, ఎమ్మెల్యే సతీమణి,పట్టణ నాయకులు,ఎం సూరిబాబు,నాతరి స్వామి,సోషల్ మీడియా నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దీపావళి పండుగ వేడుకలు..




**నిజాంపేట,నవంబర్01(సూర్యరేఖ)** మండల వ్యాప్తంగా గురువారం దీపావళి పండుగను పురస్కరించుకొని ఆయా గ్రామాలలో దుకాణా దారులు దుకాణాలను అరటికొమ్మలు బంతిపూలు విద్యుత్ దీప కాంతులతో ముస్తాబు చేసి లక్ష్మీదేవి పూజలను ఘనంగా నిర్వహించారు.ఈ మేరకు నిజాంపేట మండల కేంద్రంలో గురువారం లక్ష్మీ పూజలు ఘనంగా నిర్వహించామని గ్రామ పురోహితులు వేలేటి లక్ష్మీ శాస్త్రి అన్నారు.అమ్మవారి కృపతో మండల గ్రామ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని వేడుకున్నామన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## పట్టుబద్రుల ఓటు నమోదు చేసుకోవాలి..

**భారత రాష్ట్ర సమితి ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు**

**బివి శివ శంకర్ రావు**



**కొల్చారం,నవంబర్01 (సూర్యరేఖ)** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదు కొరకు తేదీ సమీపిస్తున్నందున ఓటు నమోదు చేసుకోవాలి.ఇంకా చాలామంది అభ్యర్థులు తమ ఓటు నమోదు చేసుకోలేదు.2021 అక్టోబర్ చివరి నాటికి డిగ్రీ పూర్తి చేసుకున్న అభ్యర్థులందరూ ఓటు నమోదుకు అర్హులే కావున దయచేసి అభ్యర్థులందరూ ఓటు నమోదు చేసుకోగలరు. గతంలో ఓటు హక్కు ఉన్నవారు కూడా తిరిగి ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.ఇట్టి నమోదు ఆన్ లైన్ లో కానీ ఆఫ్ లైన్ లో గాని చేసుకోవచ్చు ఆన్ లైన్ లో నమోదు చేసుకునే అభ్యర్థులు ముందుగా డిగ్రీ మెమో,ప్రొవిజినల్ సర్టిఫికెట్స్,ఆధార్,ఓటర్ ఐడి జిరాక్స్ ల మీద ప్రభుత్వ గెజిటెడ్ అధికారితో అటే స్టేషన్ చేయించినచో అట్టి సర్టిఫికెట్ ద్వారా స్కాన్ చేసి నమోదు చేసుకోవచ్చును.అట్టివారు ఫిజికల్ గా వెరిఫికేషన్ కొరకు ఎమ్మార్వో ఆఫీస్ వెళ్లాల్సిన అవసరం లేదు.గెజిటెడ్ అధికారితో అటెస్టేడ్ లేకుండా స్కాన్ చేసినచో ఫిజికల్ వెరిఫికేషన్ కోసము స్థానిక తహసిల్దార్ కార్యాలయం వెళ్ళవలసి ఉండగా,ఫిజికల్ గా నేరుగా నమోదు చేసుకునే అభ్యర్థులు ఒరిజినల్ చూపించి అక్కడే నమోదు చేసుకోవాలి.ఒకవేళ అటే స్టేషన్ కానీ దరఖాస్తులు ఏవైనా ఉంటే అవి కూడా పరిగణలోకి తీసుకొని బిఎల్ఓలు తర్వాత వెరిఫికేషన్ వేస్తారు.కావున మీరు దయచేసి సకాలంలో మీ ఓటు నమోదు చేసుకోగలరని బివి శివశంకర్ రావు తెలిపారు.

# క్రీడల పట్ల యువత ఆసక్తిని పెంచుకోవాలి

**ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తితో రాణించాలి..**
**యువత ఆ చెడు అలవాట్ల వైపు పోకుండా క్రీడల వైపు మొగ్గు చూపాలి..**
**ఇబ్రహీంపట్నం ఏసిపి కెవిపి రాజు,యాచారం సిఐ శంకర్ నాయక్**



**ఇబ్రహీంపట్నం,నవంబర్01(సూర్యరేఖ)** యువత చెడు అలవాట్లకు పోయి తమ బంగారు జీవితాలను నాశనం చేసుకోవద్దని ఇబ్రహింపట్నం ఏసిపి కెవిపి రాజు తెలిపారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి,శారీరక దారుఢ్యానికి దోహదపడతాయని ఉద్దేశంతో యాచారం మండలం మాల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టి మండల ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇబ్రహీంపట్నం ఏసిపి కెవిపి రాజు,యాచారం సిఐ శంకర్ నాయక్ హాజరైనారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...యువత క్రీడల్లో రాణించి ఉన్నత స్థానాలకు చేరాలని యువతకు సూచించారు. యువతకు చదువులతో పాటు క్రీడలు కూడా ముఖ్యమే అన్నారు.ఇలాంటి క్రీడలు నిర్వహించడం వల్ల యువతలోని నైపున్యాలను బయటకు తీయవచ్చని తెలిపారు. గెలుపోటములు ఆటలో సహజం అన్నారు.ఎప్పుడు కూడా ఆటల,పోటీలలో ఓటమిని కూడా గెలుపుగా స్వీకరించాలని యువతకు సూచించారు.యువత అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఆటల, పోటీలు యువత మధ్య స్నేహ,సంబంధాలను పెంపొందిస్తాయని అన్నారు. వివిధ జట్ల మధ్య ఐక్యత పెరిగి స్నేహం మరింత బలపడుతుందని తెలిపారు.యువత క్రీడలను అలవాటు చేసుకుంటే ఆరోగ్యంతో పాటు తెలివి, తేటలు పెరుగుతాయన్నారు.జీవితంలో చదువు ఎంత ప్రాముఖ్యమో,క్రీడలు కూడా అంతే ప్రాముఖ్యం అన్నారు. క్రీడలతో యువత క్రమశిక్షణతో పాటు క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకునే వెసులుబాటు కలుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్క క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తితో రాణించాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లోని యువత చెడు వ్యసనాల వైపు పోకుండా ఇలాంటి క్రీడలు దోహదపడతాయని అన్నారు.ఎప్పటికప్పుడు క్రీడల పట్ల శ్రద్ధ చూపడం వల్ల అనేక రుగ్మతల వల్ల నుంచి బయట పడే అవకాశం లభిస్తుందన్నారు.ఈ మధ్యన యువత చెడు అలవాట్లకు,మద్యానికి,డ్రగ్స్ కు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.యువత ఆ చెడు అలవాట్ల వైపు పోకుండా క్రీడల వైపు మొగ్గు చూపాలని కోరారు. అనంతరం మొదటి బహుమతి రూ.10116,రెండో బహుమతి రూ.5116 మూడో బహుమతి రూ.2000 బహుమతులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్సై సత్యనారాయణ,ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి,విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు దేరంగుల ఈశ్వర్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గుడుగుంట్ల రమేష్,గొల్లపల్లి వెంకటేష్, హైస్కూల్ చైర్మన్ గుడుగుంట్ల కృష్ణ,టోర్నమెంట్ ఆర్గనైజర్ చిన్నోల శ్రీకాంత్,చెలిమల బాలకృష్ణ,మించ రాజు,వంశీ,గణేష్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సర్వేకు ఏర్పాట్లు ముమ్మరం..

**అధికారులకు మెటీరియల్ పంపిణీ..**
**మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్**



**రామాయంపేట,నవంబర్ 01(సూర్యరేఖ)** ఈనెల 6 నుండి చేపట్టనున్న సమగ్ర కుటుంబ సర్వేకు ఏర్పాట్లను ముమ్మరం చేస్తున్నట్లు రామాయంపేట మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్ తెలిపారు.శుక్రవారం ఈ మేరకు మున్సిపల్ కార్యాలయంలో సర్వేకు సంబంధించిన మెటీరియల్ను అధికారులకు అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక, విద్య,ఉపాధి,రాజకీయ,కులాల సర్వే చేపట్టనున్న దృష్ట్యా అందుకు మున్సిపాలిటీలో ఏర్పాట్లను చేస్తున్నామన్నారు. పట్టణంలోని 12 వార్డులకు గాను ఒక్కో సిబ్బందికి 150 నుండి 170 వరకు ఇళ్లను కేటాయిస్తూ మెటీరియల్ని సంబంధిత వార్డు అధికారులకు,మెప్మా రిసోర్స్ పర్సన్ (ఆర్పి) లకు అందించడం జరిగిందన్నారు.అంతే కాకుండా సర్వేకు వెళ్తున్న ఎన్యుమరేటర్లకు సర్వే చేసే విధానంతో పాటు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఆరఐ శ్రీధర్రెడ్డితో పాటు పలువురు అధికారులు, మున్సిపల్ సిబ్బంది,మెప్మా ఆర్పిలు పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను సమర్థవంతంగా నిర్వహిస్తాం..

**మెదక్ ఆర్డీవో రమాదేవి.**



**రామాయంపేట,నవంబర్ 01(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలని మెదక్ ఆర్డీవో రమాదేవి. అధికారులను ఆదేశించారు.శుక్రవారం రామాయంపేట మున్సిపాలిటీలో ఆమె పర్యటించారు. క్షేత్రస్థాయిలో ఇంటింటి సర్వేపై హౌస్ లిస్టింగ్ ప్రక్రియ పరిశీలనలో భాగంగా మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులో ఆమె పర్యటించి ఇంటింటా సర్వేప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... సమగ్ర కుటుంబ సర్వేలో గృహాల జాబితా నమోదు ప్రక్రియను పరిశీలించడంలో ఎటువంటి లోటుపాట్లు జరగకుండా సమర్థవంతంగా నిర్వహించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.సామాజిక, ఆర్థిక,విద్య,ఉపాధి, రాజకీయకుల సర్వేపై మున్సిపాలిటిలో విస్తృత ప్రచారం చేయాలన్నారు.అప్పుడే గృహాల్లో నివసించే ప్రజలు సర్వే నిర్వహించడానికి వచ్చే అధికారులకు సమగ్ర సమాచారం అందించేందుకు సిద్ధంగా ఉంటారన్నారు.తద్వారా సర్వే వేగవంతం అవ్వడానికి కూడా దోహదపడుతుందని సూచించారు. ఈనెల 6 నుండి చేపట్టే సర్వే ప్రక్రియకు ప్రతి ఇంటి యజమాని ఫోన్ నెంబర్,కుటుంబ సభ్యుల ఆధార్కార్డ్, రేషన్ కార్డు,భూమికి సంబంధించిన పట్టాదారు పాస్ పుస్తకంతో పాటు ఇతరత్ర సమగ్ర సమాచారంతో సిద్ధంగా ఉండి సర్వేకు వచ్చిన అధికారులకు సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ప్రతి ఇంటిని సర్వే ప్రక్రియలో భాగస్వామ్యం చేయాలని,హౌస్ లిస్ట్ ప్రక్రియ చేపట్టినప్పుడు ప్రజలకు ఈ సర్వేపై పూర్తి అవగాహన చేసుకుంటూ కొనసాగించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రజిని,మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్,ఆర్ ఐ గౌస్,మున్సిపల్ ఆర శ్రీధర్రెడ్డితో పాటు మున్ని పల్ అధికారులు పాల్గొన్నారు.

# మదర్ డైరీ మేనేజరును నిలదీసిన కుర్మిద్ద రైతులు



**ఇబ్రహీంపట్నం,నవంబర్01(సూర్యరేఖ)** మదర్ డైరీ సొసైటీ పాడి రైతులు మదర్ డైరీ మేనేజర్ వెంకటయ్యను నిలదీశిన ఘటన యాచారం మండలం కుర్మిద్ద గ్రామాల్లో చోటుచేసుకుంది.ఈ సందర్భంగా మదర్ డైరీ సొసైటీ చైర్మన్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ...ప్రతి నెల రైతులకు సకాలంలో బిల్లులు ఇవ్వకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.సంస్థ బిల్లులు ఇవ్వకున్న లాభాలలో ఉన్న నగదు తెచ్చి ఇప్పటివరకు రైతులకు కాపాడుకుంటూ వస్తున్నానని అన్నారు. కావున ఇప్పటికైనా ప్రతీ నెల 5,20 తేదీలలో తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని కోరారు.సంస్థ నుండీ రోజురోజుకు పాల ధరలు తగ్గిస్తున్నారు కానీ దాన సంచులకు మాత్రం పెంచుకుంటూ పోతున్నారన్నారు.పాల ధరలు తగ్గించడంతో రైతులు కుటుంబాలను పోషించానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.గ్రామ రైతులను అన్నివిధాలుగా కంటికి రెప్పలా కాపాడుతూ వచ్చానని చెప్పారు.కావున ఇప్పటికైనా రైతుల సంక్షేమానికి కృషి చేయాలని కోరారు. అనంతరం మేనేజర్ వెంకటయ్య మాట్లాడుతూ...రెండు రోజుల్లో సంస్థ యాజమాన్యంతో మాట్లాడి మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జంగయ్య, సొసైటీ డైరెక్టర్లు, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# నిస్సహాయులకు సహాయం చేస్తే దేవునికి సేవ చేసినట్లే

**లయన్ డా.సురభి శ్రీధర్.**




**పెద్దపల్లి,నవంబర్01(సూర్యరేఖ)** నిస్సహాయులకు సహాయం చేస్తే దేవునికి సేవ చేసుకున్నట్లే అని వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్,లయన్.డాక్టర్ సురభి శ్రీధర్ అన్నారు.శుక్రవారం గోదావరిఖని 5 ఇంక్లైన్ లోని అమ్మ పరివార్ నిస్సహాయ పిల్లల ఆశ్రమంలోని నిస్సహాయ చిన్నారులకు శ్రీధర్ మేన కోడలు సహస్ర చేతుల మీదుగా టపాకాయలు,స్వీట్లు అందించడం జరిగింది.అనంతరం డా.సురభి శ్రీధర్ మాట్లాడుతూ...నిస్సహాయులు పిల్లల మధ్య దీపావళి పండుగను జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ఆశ్రమంలోని పిల్లలకు గోదావరిఖని గంగానగర్ ఎస్.ఆర్.ఆర్ ఫైర్ వర్క్ నిర్వాహకులు గంప రాజమౌళి పద్మ,వెంకట సాయి,ప్రత్యూష,హాసిని,శ్రీనిక సహకారంతో అమ్మ పరివార్ ఆశ్రమంలో టపాకాయలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.వారికి వి.ఎస్.ఎస్.ఎస్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందిస్తున్న ప్రతి ఒక్కరికి,ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు మంద నాగరాజు,కరణ్ తదితరులు పాల్గొన్నారు

# కోనాపూర్ లో ఘనంగా గృహ వేలు ఆరాధన పండుగ

**హాజరైన మహిళలు**




**కొల్చారం,నవంబర్ 01(సూర్యరేఖ)** మెదక్ జిల్లా కొల్చారం మండలం కోనాపూర్ గ్రామంలో బుధవారం రాత్రి గృహ వెలుగు ఆరాధన పండుగను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి చిట్కుల్ పాస్టరేట్ ప్రెసిబీటర్ ఇంచార్జ్ స్థానిక సంఘ కాపరి జేమ్స్ రవీందర్,సంతోష్ కుమార్ ఇవాంజెలిస్ట్ ధన్నుర,స్థానిక సంఘస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కొల్చారం మండలం కోనాపూర్ గ్రామంలో బుధవారం రాత్రి గృహ వెలుగు ఆరాధన పండుగను రెవ.టీ సామ్యెల్అయ్య చిట్కుల్ పాస్టరేట్ ప్రెసిబీటర్ ఇంచార్జ్ కోనాపూర్ స్థానిక సంఘ కాపరి జేమ్స్ రవీందర్, కోనాపూర్ సంతోష్ కుమార్,ధన్నుర ఇవాంజెలిస్ట్ దైవ సేవకుల ఆధ్వర్యంలో మహిళలు పెద్ద ఎత్తున ఘనంగా గృహ వెలుగు పండుగను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా దైవ సేవకులు మాట్లాడుతూ...గృహ వెలుగు పండుగకు పెద్ద ఎత్తున మహిళలు రావడంతో ఎంతో సంతోషంగా ఉందని, క్యాండిల్స్ వెలిగించి పాటలు పాడుకుంటూ సిలువ చుట్టూ తిరుగుతూ దేవుని పాటలను ధ్యానిస్తూ గృహ వెలుగు పండుగను జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల మహిళలు, పురుషులు సంఘ కాపర్లు తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపేటలో షార్ట్ ఫిలిం షూటింగ్




**నిజాంపేట,నవంబర్01(సూర్యరేఖ)** మండల కేంద్రంలో ని మంజీరా స్కూల్ ఆవరణలో గల్లీ గ్యాంగ్ యూట్యూబ్ ఛానల్ వారి ఆధ్వర్యంలో షార్ట్ ఫిలిం షూటింగ్ చేపట్టారు.ఈ సందర్భంగా కథ స్క్రీన్ ప్లే దర్శకుడు శ్రీధర్ మాట్లాడుతూ... సమాజానికి మంచి మెసేజ్ అందించే వినోదాత్మకం తో కూడిన షార్ట్ ఫిలిం మంచి యాక్షన్ తో కూడిన ఫిలిం అని.ఈ షార్ట్ ఫిలింలో ప్రముఖ యూట్యూబ్ స్టార్ హీరోయిన్ రితిక నటన మంచి పెర్ఫార్మెన్స్ కనబరిచిందన్నారు.కరోనా సమయంలో కూడా గల్లీ గ్యాంగ్ యూట్యూబ్ వారి ఆధ్వర్యంలో సమాజానికి మెచ్చే మంచి మెసేజ్ షార్ట్ ఫిలిం అందించామన్నారు.ప్రతి ఒక్కరూ మా యూట్యూ బ్ ఛానల్ సబ్స్క్రైబ్ లైక్ షేర్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నటీనటులు కెమెరామెన్ బత్తులశివ, లక్ష్మణ్,శ్రీకాంత్, దినేష్,చింటూ,ప్రవీణ్,నవీన్,లక్ష్మణ్, చందు,గుడ్ల చంద్రం,తదితరులు పాల్గొన్నారు.

## లంచగొండితనంపై విద్యార్థులకు అవగాహన..




**నిజాంపేట,నవంబర్01(సూర్యరేఖ)** కేంద్ర ప్రభుత్వ విజిలెన్స్ అవగాహన వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ రంగ సంస్థ ఏపీజీవీబీ నిజాంపేట శాఖ వారి ఆధ్వర్యంలో శుక్రవారం నిజాంపేట మండల రాంపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లంచగొండితనంపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం,ఉపన్యాస పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...లంచగొండితనం అనేది మన దేశం ఆర్థిక,రాజకీయ,సామాజిక ఎదుగుదలకు అవరోధం అని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ మురళీకృష్ణ,ప్రధానోపాధ్యాయులు పద్మా రెడ్డి,ఉపాధ్యాయులు ఈశ్వరయ్య, అర్జున్,నరేష్, కుమారస్వామి,షాదుల్ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ నిఖిల్ వెంకటేష్,బ్యాంకు మిత్రలు రవి,మురళి సిఏ స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీ నూతన బోర్డు చైర్మెన్ నియమితులైన బీఆర్ నాయుడును సన్మానించిన ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్






**రాజేంద్రనగర్,నవంబర్ 01** తిరుమల తిరుపతి దేవాలయం బోర్డు చెర్మెన్ గా టీవీ 5 చైర్మెన్ బీఆర్ నాయుడు బాధ్యతలు చేపట్టనున్న నేపథ్యంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా బీఆర్ నాయుడుకు ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చొరవ చూపాలని బీఆర్ నాయుడును కోరినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు.ఈ మేరకు బీఆర్ నాయుడు సానుకూలంగా స్పందించినట్లు ఆయన వివరించారు.

## ముత్తారం కస్తూర్బా గాంధీ విద్యార్థులకు మెరుగైన వైద్యం అందిస్తాం..

**అస్వస్థతకు గురైన విద్యార్థినులను పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు**



**ముత్తారం,నవంబర్01(సూర్యరేఖ)** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యార్థినీలకు పూర్తిస్థాయిలో కోలుకునే వరకు మెరుగైన వైద్యం అందిస్తామని రాష్ట్ర ఐటి పరిశ్రమలు,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు అన్నారు.అస్వస్థతకు గురై హైదరాబాదులో చికిత్స పొందుతున్న విద్యార్థునిలను మంత్రి పరామర్శించారు.ముత్తారం మండల కేంద్రములోని కేజీబీవీ విద్యార్థినులు అస్వస్థతకు గురై హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ అపోలో ఆసుపత్రిలో ముగ్గురు విద్యార్థులు రక్షిత,రేవతి,సునీత విద్యార్థినులను చికిత్స పొందుతున్నారు.వారిని మంత్రి పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు.పూర్తిగా కోలుకున్న అనంతరం విద్యార్థులను ఇంటికి పంపిస్తామని వైద్యులు తెలిపినట్లు మంత్రి వెల్లడించారు. మంత్రి శ్రీధర్ బాబు వెంట ప్రభుత్వ చీఫ్ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఉన్నారు.

# అన్నదాతకు హరిగోస తప్పదు.?





**ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 10 రోజులు గడుస్తున్నా..**
**తూకం వేయని అధికారులు..**
**రైతన్నలను వెంటాడుతున్న వర్షం**
**వర్షానికి తలచిన ధాన్యాన్ని చూసి కన్నీరు పెడుతున్న రైతులు..**

**కొల్చారం,నవంబర్ 01(సూర్యరేఖ)** కొల్చారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో గురువారం మధ్యాహ్నం కురిసిన అకాల భారీ వర్షానికి రైతులు ఆరబెట్టిన ధాన్యంలోకి వర్షపు నీరు చేరింది.వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతన్నలు ఆరబోసిన ధాన్యం తడిసి ముద్దయి రైతులు ఆగమాగం అయ్యారు.మండలంలోని అన్ని గ్రామాల్లో గత పది రోజులుగా రైతన్నలు వరి పంట కోతలు ప్రారంభించి..వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో ఆరబోసుకున్నారు.అకాల వర్షాలతో చేతికి వచ్చిన ధాన్యం తడిసి పోయింది.దీంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం వరి కొనుగోలు కేంద్రాలను నామమాత్రంగా ప్రారంభించినప్పటికీ తూకం వేయడం మాత్రం ప్రారంభించకపోవడంతో.. వరి ధాన్యం రాశులు కొనుగోలు కేంద్రాలలో కుప్పలు కుప్పలుగా పేరుక పోయాయని రైతులు వాపోయారు.తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వరి ధాన్యం తూకం వేసి కొనుగోళ్లు ప్రారంభించాలని రైతన్నలు కోరుతున్నారు.

# అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది






**ఘనంగా పోచమ్మ దేవాలయం వార్షికోత్సవం..**
**మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**రాజేంద్రనగర్,నవంబర్ 01** అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.శుక్రవారం బాబుల్ రెడ్డి నగర్ పోచమ్మ దేవాలయం వార్షికోత్సవ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న కార్పొరేటర్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసారు.అలాగే ప్రతి అమావాస్య రోజు నిర్వహించే అన్నదాన కార్యక్రమాన్ని కార్పొరేటర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదన్నారు.అన్నం పరబ్రహ్మ స్వరూపమన్నారు. ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని అలవర్చుకోవాలని సూచించారు. హిందూ పురాణాల ప్రకారం, దానాల్లో ఉత్తమమైన దానం అన్నదానమని, ఎందుకంటే ఒకపూట భోజనం పెట్టి ఆకలితో ఉన్న వారి కడుపు నింపొచ్చు..ఇలా ఇతరుల కడుపు నింపడం వల్ల ఎంతో పుణ్యం లభిస్తుందని చాలా మంది నమ్ముతారని ఈ సందర్భంగా తెలియజేశారు.ప్రతి అమావాస్య రోజు ఇంత పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని ఆలయ కమిటీ సభ్యులను అభినందించారు. అమావాస్య రోజు అన్నదానంచేయడం ఎంతో పవిత్రమైందన్నారు. అమావాస్య అన్నదాన కార్యక్రమాల్లో తన వంతు సహాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వెంకటేష్,దేవాలయ కమిటీ సభ్యులు ఉప్పల్ శీను,వెంకటేష్ రమేష్ రెడ్డి,సంతోష్ గౌడ్, వెంకటరమణ గుప్తా,గోపాల్ నాయక్, శంకరయ్య, కురుమయ్య,మల్లేష్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ లో వైభవంగా దీపావళి వేడుకలు..చిన్నారుల సందడి







**రాజేంద్రనగర్,నవంబర్ 01** దీపావళి పర్వదినాన్ని రాజేంద్రనగర్ నియోజకవర్గం వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు.శని, ఆదివారాల్లో మహిళలు ప్రత్యేకంగా లక్ష్మిదేవి పూజలు నిర్వహించారు.సాయంత్రం వేళలో వాకిళ్లముందు అందమైన ముగ్గులు వేసి ప్రమిదలు వేలిగించి రకరాల రంగుళ క్రాకర్లు,పటాసలు కాల్చి సందడి చేశారు. భక్తులతో దేవాలయాలన్నీ కిటకిటలాడాయి. సాయంత్రం వ్యాపార,వర్తక,వాణిజ్య దుకాణాల్లో ధనలక్ష్మి పూజలు జరిపారు. రాజేంద్రనగర్ లో బాణాసంచా విక్రయాలు భారీగా పెరిగాయి.దుర్గానగర్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన టపాసుల విక్రయ కేంద్రాలు కోనుగోలుదారులతో కిటకిటాలాడాయి. ప్రజలు తమ కుటుంబ సభ్యులతో కలిసి టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ దంపతులు, మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి దంపతులు వారి వారి గృహాల్లో దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ..దీపావళి అంటే వెలుగు అని,జీవితాల్లో వెలుగు నింపుకొని, పదిమందికి పంచాలని,దీపావళి అంటే దీపాలు వెలిగించే పండుగని,మన మనసుల్లో చీకటిని పాలద్రోలి,వెలుగులను నింపే పండగే దీపావళి అన్నారు.దీపావళి అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.



**ఎమ్మెల్యేకు దీపావళి శుభాకాంక్షలు..**

దీపావళి పండుగను పురస్కరించుకుని ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ కు రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శివరాంపల్లి పడమటి శ్రీధర్ రెడ్డి,మాదూరి ప్రభాకర్ రెడ్డి,మోహన్ రావు, రాము,రమేష్,శ్రీకాంత్ రెడ్డిలు మర్యాద పూర్వకంగా కలుసుకొని దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

## నార్సింగ్ రైస్ మిల్లులో అగ్నిప్రమాదం..



**చేగుంట,నవంబర్ 01(సూర్యరేఖ)** మెదక్ జిల్లా చేగుంట ఉమ్మడి మండలం,నార్సింగి మండల కేంద్రంలోని తిరుమల రైస్ మిల్లులో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. గురువారం రాత్రి దీపావళి లక్ష్మీ పూజలు చేసి తిరుమల రైస్ మిల్ యజమాని ఎర్రం శ్రవణ్ కుమార్ ఇంటికి వెళ్లిపోయారు.శుక్రవారం ఉదయం ఒక్కసారిగా రైస్ మిల్ ఆవరణలో మంటలు చెలరేగగా భారీ సంఖ్యలో నిల్వ ఉంచిన గన్ని బ్యాగులు పూర్తిగా తగలబడ్డాయి.రైస్ మిల్లు షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు అంటుకున్నాయి.దీంతో వేల సంఖ్యలో గన్ని బ్యాగులు తగలబడి పూర్తిగా మంటలు వ్యాపించి ఆ ప్రాంతమంతా పొగలు అలుముకున్నాయి.రామాయంపేట అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పినప్పటికీ పూర్తిస్థాయిలో గన్ని బ్యాగులు తగలడంతో సుమారు రూ.9 నుంచి 12 లక్షల ఆస్తి నష్టం వాటిల్లిందని యజమాని ఎర్రం శ్రవణ్ కుమార్ వాపోయాడు.

## రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ కు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన

**శ్రీనివాస సేవాసమితి చైర్మన్ పెండ్యాల సాయి మాలిక్**



**రాజేంద్రనగర్,నవంబర్ 01** దీపావళి పండుగను పురస్కరించుకొని శ్రీనివాస సేవా సమితి చైర్మన్ పెండ్యాల సాయి మాలిక్ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దీపావళి ప్రతి ఇంట్లో వెలుగులను నింపాలని ఆకాంక్షించారు.

## 48 గంటల వ్యవధిలో ధాన్యం చెల్లింపులు పూర్తి చేయాలి..

**రైతుల వద్ద నుంచి ఎటువంటి కోతలు లేకుండా ధాన్యం కొనుగోలు..**
**ధాన్యం కొనుగోలుపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి,నవంబర్01(సూర్యరేఖ)** రైతులు వద్ద నుంచి కొనుగోలు చేసిన ధాన్యానికి 48 గంటల్లోగా మద్దతు ధర చెల్లించేలా చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ధాన్యం కొనుగోలుపై అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ...ధాన్యం కొనుగోలు కేంద్రాలు జిల్లాలో పూర్తి స్థాయిలో ప్రారంభించాలని అన్నారు.సోమవారం నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని సంబంధిత రైస్ మిల్లులకు కేటాయించాలని కలెక్టర్ ఆదేశించారు.రైతులకు ప్రతిరోజు వాతావరణ శాఖ సూచనలు అందజేయాలని,అకాల వర్షం వల్ల పంట ఎక్కడ నష్టం కలగకుండా చూడాలని అన్నారు.రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఓ.పి.ఎం.ఎస్ లో నమోదు చేయాలని,రైతులకు ప్రభుత్వ లక్ష్యం ప్రకారం 48 గంటలలోగా ధాన్యం డబ్బులు అందేలా చూడాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు.రైస్ మిల్లుల వద్ద ఎక్కడ దాన్యం కోతలు ఉండడానికి వీలులేదని,ధాన్యం నాణ్యతను కొనుగోలు చేసే సమయంలోనే పరిశీలించాలని కలెక్టర్ సూచించారు.నాణ్యత ప్రమాణాల ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లించాలని రైతులకు ఎక్కడ ఎటువంటి ఇబ్బంది కలగవద్దని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.అనంతరం కలెక్టర్ మద్దతు ధరకు సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి,జిల్లా సహకార అధికారి శ్రీ మాల,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రవీందర్,జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేందర్,జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్,జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**చేగుంట మండల నాయకులు అయిత పరంజ్యోతి**



**చేగుంట,నవంబర్ 01(సూర్యరేఖ)** చేగుంట మండల పట్టణ కేంద్రంలో ఎర్ర దుర్గవ్వ అనారోగ్యంతో మృతి చెందాడు.ఈ విషయం తెలుసుకున్న దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు చేగుంట కాంగ్రెస్ అయిత పరంజ్యోతి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికీ రూ.5 వేలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సత్యనారాయణ,సోమ వెంకటేష్,చంద్రయ్య , మైసయ్య,ఎర్ర యాదగిరి,నర్సింలు,ఎర్ర దశరథ్, రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ పట్టా పొందిన జానకిరామ్ ని సన్మానించిన ఫాస్టర్ బెన్నీ,శ్రీలత,క్రైస్తవ సోదర సోదరీమణులు

**పిలదెల్ఫియా ప్రార్థన మందిరంలో ముగిసిన ఉపవాస దీక్షలు..**

**శివంపేట,నవంబర్01(సూర్యరేఖ)** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని పోతారాజుపల్లిలోని పిలదేల్ఫియా చర్చిలో డాక్టరేట్ పట్టా పొందిన జానకిరామ్ ని ఫాస్టర్ బెన్నీ శ్రీలత, క్రైస్తవ సోదర సోదరీమణులు ఘనంగా సన్మానించి సత్కరించారు.ఈ సందర్భంగా ఫాస్టర్ బెన్నీ శ్రీలత లు మాట్లాడుతూ...డాక్టర్ జానకిరామ్ ని ఆ ఏసు క్రీస్తు దేవుడు చల్లగా చూడాలని,వారి కుటుంబాన్ని, వృత్తిని,వ్యాపారాన్ని వృద్ధి చెంది సమాజంలో ఒక గొప్ప ఉన్నత శిఖరాలకు చేరుకునేలా దీవించు తండ్రి అని ఏసు ప్రభువు కీర్తించి దేవుని వ్యాఖ్యం చదివి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.పోతరాజుపల్లిలోని పిలదెల్ఫియ ప్రార్థన మందిరంలో గురువారం నిర్వహించిన 40 రోజుల ఉపవాస దీక్షలు ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రెవరెండ్ జాయ్ చేరి యాన్ హాజరై ప్రత్యేక దీవెనలు ఇచ్చి ఆశీర్వాద సందేశం ఇచ్చారు.అనంతరం డాక్టర్ జానకిరామ్ మాట్లాడుతూ...దైవారాధనలో ప్రభువు బిడ్డలు 40 రోజుల పాటు ఏసు క్రీస్తును స్తుతిస్తూ కర్ణ కఠోరంగా ఉపవాస దీక్షలు చేసి దేవునితో సహవాసం చేసి దివించబ డ్డారని పేర్కొన్నారు.ఏసు ప్రభువును కీర్తించి దేవుని ఆజ్ఞ ప్రకారం నిత్య నూతన ఉత్తేజం కోసం సపర్యలు చేస్తూ అలరించారన్నారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడ్డ భాగ్య రాజ్,కడిమే మోజెస్,దైవజనులు




పాస్టర్ ఎస్ బెన్నీ. శ్రీలత,కే.మోజెస్,పోలమూరి మోజెస్,కే. ఎన్ సామ్యూల్ రాజు, లూకా, సామ్యూల్, ఇమ్మానియేల్, సామ్యూల్,లాజరు,శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ జానకిరామ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బుడ్డ భాగ్య రాజ్,కౌన్సిలర్ దుర్గారెడ్డి,ఎలీషా రావు, నాగరాజ్, శంకర్, పిలదేల్ఫియా ప్రార్థన మందిరం ఫాస్టర్ బెన్నీ,శ్రీలత లతో పాటు బ్రదర్ కుమార్,ప్రభాకర్,లక్ష్మణ్,ప్రవీణ్, ఏసుదాస్, విజయ్ కుమార్,సుబ్బారావు,నరేష్, హొసన్నా, ప్రదీప్, అనంతరావు, సాయి,శేఖర్, వినయ్,రమేష్,డేవిడ్,మహేష్ శ్రీశైలం,సిస్టర్స్ సుశీలమ్మ,ఇందిరమ్మ, పుణ్యవతి, మహేశ్వరి, లక్ష్మి, సమాధానం,మరియమ్మ, సుసన్న,రజిత, లక్ష్మి,కృప జ్యోతి, విజయ,శోభ,ఎలమంద తదితరులు పాల్గొనీ డాక్టరేట్ పట్టా పొందిన లయన్ డాక్టర్ జానకిరామ్ గారిని శాలువాతో సన్మానించి సత్కరించారు.

## కోనాపూర్ లో మైనంపల్లి రోహిత్ రావు జన్మదిన వేడుకలు..




**రామయంపేట,నవంబర్ 01(సూర్యరేఖ)** మెదక్ జిల్లా కోనాపూర్ గ్రామంలో మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు జన్మదిన వేడుకలు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మామిడి సిద్ధరాములు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నందు మైపాల్ రెడ్డి,డైరెక్టర్ పిఎస్ఎస్ గడ్డం సురేష్,డైరెక్టర్ పిఏసిఎస్ మంద నర్సింలు,డైరెక్టర్ కరికే విద్యాసాగర్,పసుల అంజయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు మామిడి సతీష్,కరికే ప్రశాంత్ వైస్ ప్రెసిడెంట్ నగరపు సుశీల్ కుమార్,మాజీ ఉప సర్పంచ్ కరికే రాజు,కరికి రమేష్,గుండె రాజు, చాకలి భీమయ్య,తదితరులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లులో షార్ట్ సర్క్యూట్ భారీ అగ్ని ప్రమాదం..



**రామయంపేట,నవంబర్ 01(సూర్యరేఖ)** మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో శుక్రవారం ఉదయం న్యూ తిరుమల యాదగిరి ట్రేడర్స్ బిన్నీ రైస్ మిల్లు షార్ట్ సర్క్యూట్ వల్ల ఒక్కసారిగా మంటలు చెల్లరేగడంతో భారీ ఎత్తున నిల్వ ఉంచిన కొత్త గన్ని బ్యాగులు పూర్తిగా తగలబడ్డాయి.అక్కడ ఉన్న కార్మికులు రైస్ మిల్ యజమానికి సమాచారం అందించారు.వెంటనే రైస్ మిల్ యజమాని రామాయంపేట అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు.అక్కడికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అర్పినప్పటికీ పూర్తిస్థాయిలో గన్ని బ్యాగులు తగలబడ్డాయి.సుమారు తొమ్మిది లక్షల నుండి రూ.12 లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లిందని రైస్ మిల్ యజమాని ఎర్రం శ్రావణ్ కుమార్ తెలిపారు.

## పోలీస్ పెట్రోలింగ్..వాళ్ల అవసరాల కోసమా..లేక మామూళ్ల కోసమా.!



**కొల్చారం,నవంబర్ 01 (సూర్యరేఖ)** కొల్చారం మండలం రంగంపేట వైన్స్ దగ్గర..పోలీస్ జీవు.. అరగంటపైగా..ఆగిన వైనం..అది చూడలేక.. సూర్యరేఖ రిపోర్టర్ పోలీస్ జీవును ఫోటోలు తీస్తుండగా పోలీస్ సిబ్బంది సూర్యరేఖ,ఆదాబ్ హైదరాబాద్ రిపోర్టర్ ఫోన్ తీసుకొని మీరెందుకు ఫోటోలు తీస్తున్నారు.వీడియోలు తీస్తున్నారని, ఇద్దరు విలేకరుల ఫోను తీసుకొని పోలీసు జీబులో ఎక్కించడానికి ప్రయత్నించగా రిపోర్టర్లు అంగీకరించలేరు,మేము ప్రజల కోసం పనిచేస్తున్నాం కాబట్టి మా ప్రెస్ బైక్ పై కొల్చారం వచ్చేసరికి కొల్చారంలో ఎస్ఐ,ఏఎస్ఐ అందుబాటులో లేరు. దీనిపై తక్షణమే మేము మెదక్ జిల్లా ఎస్పీ దగ్గరికి వెళ్లేందుకు ప్రయత్నించగా కొల్చారం మండలం చెందిన మా తోటి విలేకరులు విలేకరుల ఫోను తీసుకున్న కానిస్టేబుల్ కు ఫోన్ ద్వారా మాట్లాడి మా ఫోన్లు మాకు ఇప్పించారు. సోమవారం మెదక్ జిల్లా ఎస్పీకి,మెదక్ జిల్లా జర్నలిస్ట్ యూనియన్ తరపున కొల్చారం పోలీస్ కానిస్టేబుల్ పై జిల్లా జర్నలిస్ట్ యూనియన్ తరఫున మెదక్ జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేస్తామని కొల్చారం విలేకరులు తెలిపారు.

# అంబేద్కర్ గురుకుల కళాశాలకు ఎన్నారై ఫౌండేషన్ ప్రతినిధి వితరణ

**ఖమ్మం జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీజ చేతులమీదగా అందజేత..**

**ఖమ్మం,నవంబర్01(సూర్యరేఖ)** ఖమ్మం పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంపులో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ అంబేద్కర్ జూనియర్ కళాశాలకు ఎన్ఆర్ఐ ఫౌండేషన్ ప్రతినిధి శ్రీలాక్స్ చేపూరి కిరణ్మయి కేసా జిరాక్స్ మిషన్/ ప్రింటర్ అందజేశారు.శుక్రవారం కళాశాలలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీజ చేతుల మీదుగా వాటిని అందజేశారు. అదేవిధంగా కళాశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి వీలుగా ప్రత్యేకంగా వేదికను సిద్ధం చేయడానికి సహకరిస్తామని కిరణ్మయి ఈ సందర్భంగా తెలిపారు.అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల పేద విద్యార్థుల ప్రతిభను మెరుగుపరుస్తూ ఐఐటి నీట్ వంటి జాతీయస్థాయి ప్రవేశ పరీక్షల్లో అత్యంత ప్రతిభ చూపేలా తీర్చిదిద్దడం అభినందనీయమని ఆయన అన్నారు. కళాశాలలో గతంలో జరిగిన ఒక కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మి ఎన్నారై ప్రతినిధిలకు ఐఐటి నీట్ వారాంతపు పరీక్షల ప్రశ్నాపత్రాలు, ఇతర మెటీరియల్ జిరాక్స్ కు అవుతున్న ఇబ్బందిని వారి దృష్టికి తీసుకువచ్చారు.వెంటనే స్పందించిన వారు శుక్రవారం ఎన్నారై ఫౌండేషన్ సభ్యులు లాక్స్ చేపూరి కిరణ్మయి పుట్టిన రోజు సందర్భంగా కళాశాలకు జిరాక్స్/ ప్రింటర్ను అందజే ఎడం అభినందనీయమని అడిషనల్ కలెక్టర్ శ్రీజ అన్నారు.ఈ



సందర్భంగా ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మి ఎన్నారై ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మాట్లాడు తూ... కళాశాల అవసరాలను తీర్చడంతోపాటు భవిష్యత్తులో కూడా విద్యార్థులకు ఆర్థికపరమైన ఇబ్బందులు తీర్చే టందుకు ముందుకు రావడం గొప్ప విషయమని అడిషనల్ కలెక్టర్ అభినందించారు. కళాశాల విద్యార్థులు ఐఐటి,నీట్ లతోపాటు ఇతర జాతీయస్థాయి ప్రవేశ పరీక్షల్లో సాధించిన విజయాలను ప్రిన్సిపల్ వివరించగా అడిషనల్ కలెక్టర్,ఎన్ఆర్ఐ ప్రతి నిధులు విద్యార్థు లను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎన్నారై ఫౌండేషన్ ప్రతినిధులు బయ్యన బాబూరావు,బోనాల రామకృష్ణ,కళాశాల అధ్యాపకులు, సిబ్బం ది పాల్గొన్నారు.

# అమావాస్య పర్వదినం సందర్బంగా అమ్మవారికి మహమంత్ర హోవనము..





**అమ్మవారి భక్తులకు అన్నదానం నిర్వహించిన బోడ అశోక్ కుమార్,దడువాయి అశోక్ కుటుంబ సభ్యులు..**

**శివంపేట,నవంబర్ 01(సూర్యరేఖ)** శివ్వంపేట మండల కేంద్రంలోని శ్రీబగలాముఖీ శక్తిపీఠంలో అమావాస్య పర్వదినం సందర్భంగా బగలాముఖీ ట్రస్ట్ చైర్మన్,అమ్మవారి ఉపాసకులు, బ్రహ్మర్శి శాస్త్రుల లక్ష్మీ – వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో శుక్రవారం బగలాముఖీ అమ్మవారికి విశేషమైన హరిద్రార్చన,అభిషేకం,బగలా అష్టోత్తర నామర్చనలు, మంగళహారతి,మంత్రపుష్పం, మంగళనీరాజనంతో పాటు అమ్మవారికి మహాపూజలను అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించారు.అమావాస్య పర్వదినం సందర్భంగా అమ్మవారికి పసుపు రంగు వస్త్రాలు,హరిత వర్ణ పుష్పాలతో విశేష అలంకరణ చేసి నానావిధ ఫలాలతో నైవేద్యం సమర్పించారు.అమ్మవారికి అమావాస్య మహామంత్ర హోవనము అమావాస్య పర్వదినం సందర్భంగా శుక్రవారం బగలాముఖీ శక్తిపీఠం ధ్యానమందిర ప్రాంగణంలో బగలాముఖీ మహామంత్ర హోవనము నిర్వహించడం జరిగినది. అమ్మవారి ఉపాసకులు వెంకటేశ్వర శర్మ చేతులమీదుగా మహామంత్ర హరిద్రాహోవనము క్రతువును నిర్వహింపజేసీ, భక్తులకు అమ్మవారి హోవనహోమబస్వంతో పాటు తీర్థప్రసాదాలను అందజేశారు.ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి శివ్వంపేటలో బగలాముఖీ అమ్మవారి దర్శనం కోసం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.ఎప్పుడు లేనంతగా శుక్రవారం అమావాస్య సందర్భంగా బగలాముఖీ శక్తిపీఠం భక్తులతో కిటకిటలాడింది .” ఐం బగలంబాయై నమః “ అంటూ అమ్మవారి మూల మంత్రంతో పాటు బగలాముఖీ నామస్మరణతో శక్తిపీఠం పరిసరాలన్నీ మార్మోగిపోయాయి. మహామంత్ర హోవనములో పాల్గొన్న ప్రముఖులు అమావాస్య పర్వదినం సందర్భంగా బగలాముఖీ శక్తిపీఠంలో శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక పూజలు, అమ్మవారి మహామంత్ర హోవనములో బగలాముఖీ శక్తిపీఠం స్థలదాతలు పబ్బ రమేష్ గుప్త – స్వరూప దంపతులు,మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త– స్వాతి దంపతులు ట్రస్ట్ సభ్యులు పత్రాల శ్రీనివాస్ గౌడ్, దాతలు నందకిషోర్, చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, శక్తిపీఠం అధికార సభ్యులు జిన్నారం పెద్దగౌని సూర్యంకుమార్ గౌడ్,సాంస్కృతిక శాఖ రాష్ట్ర డైరెక్టర్ మామిడి హరికృష్ణ దంపతులు,వంజరి కొండల్,గ్రామకమిటీ అధ్యక్షులు ముద్దగల్ల లక్ష్మీనర్సయ్య, బాసంపల్లి పోచగౌడ్,ముద్దగల్ల రాజు, రాజీపేట కిషన్, బ్రహ్మచారి,పిల్లుట్ల డాక్టర్ సంద్ర సుదర్శన్,మసాయిపేట శివ్వయ్య,తదితరులు పాల్గొన్నారు.

### అన్నదానం నిర్వహించిన దడువాయి అశోక్ కుటుంబసభ్యులు...

అమావాస్య పర్వదినం సందర్భంగా శుక్రవారం శివ్వంపేట బగలాముఖీ శక్తిపీఠంలో అమ్మవారి దర్శన భాగ్యం కోసం విచ్చేసిన భక్తులందరికి ఉప్పల్ నివాసి బోడ అశోక్ కుమార్ – సులోచన, శివ్వంపేటకు చెందిన దడువాయి అశోక్– తులస మ్మ దంపతులు తమ స్వంత డబ్బులతో అన్నదానం నిర్వ హించడం జరిగినది.అన్నదానం నిర్వహించిన దాతలను శక్తి పీఠం ట్రస్ట్ చైర్మన్ వెంకటేశ్వర శర్మ, స్థలదాతలు పబ్బ రమేష్ గుప్త,పబ్బ మహేష్ గుప్త ఆధ్యాత్మిక వేత్తలు అభినందించారు.

## హెచ్ నందిని రాష్ట్రస్థాయి కబడ్డీకి ఎంపిక..



**చేగుంట,నవంబర్ 01(సూర్యరేఖ)** సిద్దిపేటలో జరిగిన అండర్ 17 గర్ల్స్ విభాగంలో ఉమ్మడి మెదక్ జిల్లా నుండి రాష్ట్రస్థాయి కబడ్డీకి ఎచ్.నందిని ఎంపికైనట్లు చందాయిపేట ఫిజికల్ డైరెక్టర్ శంకర్ తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చందాయిపేట ప్రధానోపాధ్యాయులు శ్రీ కిషన్,తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్, తాజా మాజీ ఉపసర్పంచ్ కొండూరి సంతోష్ కుమార్,అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ సంతోష,ఉపాధ్యాయులు విఠల్ రెడ్డి,వరాల నర్సింలు,సిద్ధి రాములు, గిరిదర్,వీణ,అజిత, తదితరులు అభినందించారు.


## ప్రభుత్వ ఉద్యోగికి బదిలీలు సహజం..

**పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అమర్ శేఖర్ రెడ్డి**

**చేగుంట,నవంబర్ 01(సూర్యరేఖ)** మెదక్ జిల్లా చేగుంట మండల పరిధిలోని కసాన్ పల్లి తండ లో గత దాదాపుగా 12 ఏండ్లుగా పని చేసి సాధారణ బదిలీలలో భాగంగా మాసాయిపేట మండలంకు వెళ్లడం జరిగింది.శుక్రవారం జరిగిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో భాగంగా కసాన్ పల్లి ప్రధానోపాధ్యా యులు నాయకం స్వాతి,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అమరశేఖర్ రెడ్డి,సీనియర్ ఉపాధ్యాయులు వెంకట్రాంరెడ్డి,చిన్న శివునూర్ ఉపాధ్యాయులు రాజశేఖర్,కసానపల్లి ఉపాధ్యాయులు రాజశేఖర్,వీవో చైర్మన్ శ్రీకాంత్, అంగన్వాడీ టీచర్ వీణ,పిల్లల తల్లి దండ్రులు, విద్యార్థులు పాల్గొని వీడ్కోలు నిర్వహించారు. పాఠశాల తరపున కనకయ్య సార్ కి చిరు సన్మానం,సత్కారం అందించారు.కనకయ్య పాఠశాలకు చేసిన సేవలు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రులు కనకయ్యకి ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతూ చిరు సన్మానం చేశారు.ఈ కార్యక్రమం వివిధ గ్రామాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగికి బదిలీలు సహజం..

**పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అమర్ శేఖర్ రెడ్డి**




**చేగుంట,నవంబర్ 01(సూర్యరేఖ)** మెదక్ జిల్లా చేగుంట మండల పరిధిలోని కసాన్ పల్లి తండ లో గత దాదాపుగా 12 ఏండ్లుగా పని చేసి సాధారణ బదిలీలలో భాగంగా మాసాయిపేట మండలంకు వెళ్లడం జరిగింది.శుక్రవారం జరిగిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో భాగంగా కసాన్ పల్లి ప్రధానోపాధ్యా యులు నాయకం స్వాతి,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అమరశేఖర్ రెడ్డి,సీనియర్ ఉపాధ్యాయులు వెంకట్రాంరెడ్డి,చిన్న శివునూర్ ఉపాధ్యాయులు రాజశేఖర్,కసానపల్లి ఉపాధ్యాయులు రాజశేఖర్,వీవో చైర్మన్ శ్రీకాంత్, అంగన్వాడీ టీచర్ వీణ,పిల్లల తల్లి దండ్రులు, విద్యార్థులు పాల్గొని వీడ్కోలు నిర్వహించారు. పాఠశాల తరపున కనకయ్య సార్ కి చిరు సన్మానం,సత్కారం అందించారు.కనకయ్య పాఠశాలకు చేసిన సేవలు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రులు కనకయ్యకి ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతూ చిరు సన్మానం చేశారు.ఈ కార్యక్రమం వివిధ గ్రామాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా మైనంపల్లి రోహిత్ రావు జన్మదిన వేడుకలు..



**రామాయంపేట,నవంబర్ 01(సూర్యరేఖ)** మెదక్ జిల్లా రామాయపేట మండలం మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.పుట్టినరోజు వేడుకలలో భాగంగా కాట్రియాల,లక్ష్మాపూర్,దంతేపల్లి పర్వతాపూర్,జెమ్ల తాండా గ్రామ కాంగ్రెస్ యువనాయకులు స్థానిక లాక్ష్మాపూర్ గేటు వద్ద కేక్ కట్టింగ్ చేసి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కమ్మరి రమేష్ చారి మాట్లాడుతూ...దేశంలోనే అతి చిన్న వయసులోనే ఎంఎల్ఏ గా ఎన్నికై నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే రోహిత్ రావు త్వరలోనే మంత్రివర్గంలో చోటు కల్పించాలని కోరారు.ఆయన నిండు నూరేళ్ళు అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలు కల్గి ఉండాలన్నారు.2025లో రోహిత్ రావు మంత్రిగా పుట్టినరోజు జరుపుకోవాలని భగవంతున్ని వెడుకున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో కమ్మరి రమేష్ చారి,శ్రావణ్ కుమార్.సాయి,బన్సిలాల్, సంతోష్,శ్యాంరాజ్,కాట్రియాల లక్ష్మాపూర్, పర్వతపూర్,దంతేపల్లి,కిషన్ తండ,జెంలా తాండాకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,యువనయకులు, మైనంపలల్లి అభిమానులు పాల్గొన్నారు.

## బాదిత కుటుంబానికి ఆర్థిక సహాయం.

**కంఠారెడ్డి తిరుపతిరెడ్డి..**



**రామాయంపేట,నవంబర్ 01(సూర్యరేఖ)** మెదక్ జిల్లా రామాయంపేట మండలం కాట్రియల గ్రామంలో అనారోగ్యంతో మృతిచెందాడు.కుమ్మరి పెంటవ్వ విషయం తెలుసుకున్న మెదక్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కంఠారెడ్డి తిరుపతి రెడ్డి వెంటనే స్పందించి బాదిత కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మైలారం శ్యామ్,మాజీ ఉప సర్పంచ్ స్రవంతి రాజేందర్ గుప్తా.బిల్లం శ్యామ్ రెడ్డి,శ్రీశైలం రెడ్డి.బిక్షపతి,సాయిరెడ్డి వారికి అందజేశారు.వారి కుటుంబానికి అండ ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI Title -Code :TELTEL 12276 Cell No.9397303326,